జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం 11 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 276 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:30 AM , సూర్యాస్తమయం : 05:55 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### కేంద్ర సమచార, కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

న్యూఢిల్లీ,డిసెంబర్10(ప్రజాజ్యోతి): కేంద్ర సమచార కమిషన్, కేంద్ర విజిలెన్స్ కమిషన్ వంటి పారదర్శక సంస్థలకు కీలక నియామకాలు ఖరారు చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ప్యానల్ బుధవారంనాడు నిర్వహించిన ఉన్నత

మిగతా1 2లో..

### నైట్ క్లబ్స్, రెస్టారెంట్స్, హోటల్స్‌లో బాణసంచా నిషేధం

**గోవా ప్రభుత్వం సంచలన నిర్ణయం**

పనాజి,డిసెంబర్10(ప్రజాజ్యోతి): నూతన సంవత్సర, క్రిస్మస్ వేడుకలకు గోవా సిద్ధమవుతున్న తరుణంలో నైట్ క్లబ్ అగ్నిప్రమాద ఘటన కలకలానికి దారి తీసింది. ఈ ఘటనలో

మిగతా 2లో..



## గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో

# అగ్రస్థానం

**అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటి**

**సమిష్టి కృషికి ఇదో పెద్ద నిదర్శనం**

- స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు వేల కోట్లు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం





హైదరాబాద్,డిసెంబర్10(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లో ఉన్న అగ్రస్థాయి స్టార్టప్స్‌లో గూగుల్ ఒకటని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మీరు యువకులు, శక్తివంతులు.. సాధారణంగా మీరు మీ కలలను సాకారం చేసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. బుధవారం టీ హబ్‌లో గూగుల్ స్టార్టప్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు రూ.వేల కోట్లు కేటాయిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం స్టార్టప్‌గా ప్రస్థానం

మిగతా 12లో..

## ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

- వెయ్యికోట్లు విడుదలకు సిఎం రేవంత్ అంగీకారం
- వెంటనే విడుదలకు విద్యాశాఖ ఉత్తర్వులు
- అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధికి కంకణం
- తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియాదే కీలకం
- ధైర్యంతో కాదు.. గుండెనిండా ప్రేమతో ఇక్కడికి వచ్చా
- చదువు రాకున్నా..చదువు విలువ తెలిసినోడిని

**ఉస్మానియా సభలో సిఎం రేవంత్ భావోద్వేగ ప్రసంగం**

హైదరాబాద్,డిసెంబర్10(ప్రజాజ్యోతి): ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలనే సంకల్పంతో వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమాలకు ఉస్మానియానే కేంద్రమని అన్నారు. ఎన్నో ఉద్యమాలకు ఇది వేదికగా నిలిచిందన్నారు. ఆధిపత్యానికి వ్యతిరేకంగా తెలంగాణలో అనేక పోరాటాలు వచ్చాయి. నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం జరిగింది. సామాన్యులైన చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య.. దొరలపై పోరాడారు. ఉమ్మడి రాష్ట్రంలో న్యాయం జరగలేదని తెలంగాణ ఉద్యమం వచ్చింది. ఉద్యమాన్ని ఉస్మానియా నుంచే విద్యార్థులు ప్రారంభించారు.

మిగతా 12లో..

# నేడే తొలివిడత పంచాయితీ పోరు

- ఎన్నికల నిర్వహణకు సర్వసిద్ధం
- తొలి విడతలో మొత్తం 189 మండలాలు
- 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు
- రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు
- తొలి విడతలో ఓటేయనున్న 56,19,430 మంది ఓటర్లు
- గ్రామాల్లో భారీగా బందోబస్తు ఏర్పాటు
- ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్
- మధ్యాహ్నామే ఓట్ల లెక్కింపు.. ఫలితం ప్రకటన

**వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



హైదరాబాద్,డిసెంబర్10(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. ఇప్పటికే జోరుగా ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు నేటి ఎన్నికల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీ ఎన్నికల్లో పోటీ పెరిగింది. తెలంగాణలో తొలి దశ గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ గురువారం జరగనున్నాయి. హైదరాబాద్‌లో ఎస్ఈసీ రాణి కుముదిని విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి దశ పల్లె పోరుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. గురువారం ఉదయం 7.00 గంటల నుంచి ఈ పోలింగ్ ప్రారంభమవుతుందన్నారు. ఈ తొలి దశలో 56,19,430 మంది ఓటర్లు.. తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

మిగతా 2లో..

## గ్లోబల్ సమమిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

**పేరెన్నిక గన్న కంపెనీలతో పలు ఒప్పందాలు**

**ముందస్తు కార్యక్రమాలతోనే రాహుల్, ఖర్గేలు రాలేదు**

**త్వరలోనే పార్టీ పదవుల భర్తీని పూర్తి చేస్తాం**

**మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

హైదరాబాద్, డిసెంబర్10(ప్రజాజ్యోతి): గ్లోబల్ సమ్మిట్‌తో ఊహించని స్థాయిలో తెలంగాణకు పెట్టుబడులు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు. పేరుగాంచిన కంపెనీలతోనే తమ ప్రభుత్వానికి ఒప్పందాలు జరిగాయని వివరించారు. ముందు కొన్ని కార్యక్రమాలు

మిగతా 12లో..



# 65ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు

**ఆర్టీసికి 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు**

**కాలుష్య నివారణ లక్ష్యంగా కృషి**

**బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం**



హైదరాబాద్,డిసెంబర్10(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచుతూ, ఆర్టీసీని కాలుష్య రహిత ప్రజా రవాణా వ్యవస్థగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. రాణిగంజ్ ఆర్టీసీ డిపోలో 65 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఈ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణ ఆర్టీసీలో 810 ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో జంట నగరాల పరిధిలో 300కు పైగా బస్సులు తిరుగుతున్నాయి.జనవరి చివరి నాటికి మరో 175 ఎలక్ట్రిక్ బస్సులు

మిగతా 2లో..

## ఆదిలాబాద్ రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

ఆదిలాబాద్,ద డిసెంబర్10(ప్రజాజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. జైనథ్ మండలం తరోడ సమీపంలో బుధవారం తెల్లవారుజామున కారు బోల్తా పడింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందగా.. మరొకరికి గాయాలయ్యాయి. మృతులను ఆదిలాబాద్‌లోని జైజవాన్ నగర్, లక్ష్మీనగర్ వాసులుగా గుర్తించారు. మహారాష్ట్రకు మేస్త్రీ పనికి వెళ్లి తిరిగి కారులో వస్తుండగా ప్రమాదం జరిగింది. మృతదేహాలను జిల్లా కేంద్రంలోని రిమ్స్ మార్చురీకి తరలించారు.

## తొలివిడత పంచాయితీకి భారీ బందోబస్తు

**రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి**


హైదరాబాద్,డిసెంబర్10(ప్రజాజ్యోతి): తెలంగాణలో గురువారం జరిగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు జిల్లాల పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేసిందన్నారు. మొత్తం 3,800కు పైగా పంచాయతీల్లో ఎన్నికలు

మిగతా 12లో..

# బంగారమవుతోంది

**బంగారంతో పోటీ పడుతున్న ధరలు**

**సామాన్యులకు చుక్కలు చూపుతున్న రేట్లు**



న్యూఢిల్లీ,డిసెంబర్10(ప్రజాజ్యోతి): నిన్నమొన్నటి వరకు పసిడి గురించి బెంగెట్టుకున్న వారంతా ఇపపుడు వెండిపైనా బెంగపడుతున్నారు. బంగారం లాగే వెండి కూడా బంగారమయ్యింది. వెండి ధరల గురించి చర్చించుకుంటున్నారు. బంగారంతో పాటు ఇన్నాళ్లు పెరిగిన వెండి.. ఇప్పుడు పసిడిని దాటేసి పరుగులు పెడుతోంది. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా ఔన్సు 60 డాలర్లు దాటేసింది. దీన్ని అనుసరించి దేశీయంగానూ వెండి ధర భారీగా పెరిగింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం రూ.1.92 లక్షలు పలుకుతోంది. సరిగ్గా ఏడాదిక్రితం తొలిసారి రూ.లక్ష మార్కును దాటిన వెండి.. ఇప్పుడు రూ.2 లక్షల మార్కు దిశగా దూసుకెళుతోంది. అంతర్జాతీయ విపణిలో గత కొన్ని రోజులుగా 50 డాలర్లు పైన ట్రేడయిన వెండి ఒక్కసారిగా దాదాపు 5 శాతం మేర పెరిగింది. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గిస్తుందన్న అంచనాలు, సరఫరాలో అంతరాలు దీనికి కారణమని అనలిస్టులు పేర్కొంటు న్నారు. ఫెడ్ వడ్డీ రేట్లను పావు శాతం మేర తగ్గిస్తుందన్న అంచనాలు ఈసారి బలంగా ఉన్నాయి. రేట్ల

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాహుల్ కన్నా ప్రియాంక బెటర్ !

లోక్‌సభలో రెండు రోజుల పాటు రెండు అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యలు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. నెహ్రూ ద్రోహం గురించి మోడీ మాట్లాడిన సందర్భంలో ఆమె గట్టిగానే ఎదుర్కొన్నారు. ఇవాళ జరుగుతున్న అభివృద్ధికి అంతా నెహ్రూ వేసిన పునాది అని గట్టిగా చెప్పగలిగారు. అలాగే వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ కలుగుతున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగల రని భావించవచ్చు. ఎందుకంటే రాహుల్ కేవలం ఓట్ చోరీ అని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. బీహార్‌లో ఇదే నినాదంతో పోయి బొక్కబోర్లా పడ్డారు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. ఓట్ల తొలగింపు ద్వారా అర్హులైన ఓటర్లను గుర్తించ కేసు వేయించివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. సుప్రీం కూడా ఇదే కోరింది. కానీ రాహుల్ అది చేయలేదు. తాజాగా పార్లమెంటులోమంగళవారం సర్ ప్రక్రియపై రాహుల్ మాటలు పేలవంగా ఉన్నాయి. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం లేదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధంగానూ లేదు. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఓటుచోరీ అనేది అతిపెద్ద దేశద్రోహమని, ఎన్నికల సంఘంతో కలిసి భాజపా దానికి పాల్పడుతోందని రాహుల్‌గాంధీ మరోసారి ఆరోపించారు. ఎన్నికల సంస్కరణలపై మంగళవారం లోక్‌సభలో ప్రత్యేక చర్చలో ఆయన తన పాత మాటలనే రికార్డుగా వినిపించారు. దేశ మూలాలనే దెబ్బతీసేలా ఓటుచోరీ జరుగుతోందని, సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజలల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. ఎన్నికలకు నెల ముందు మెషీన్ రీడబుల్ నమూనాలో అన్ని పార్టీలకూ ఓటర్ల జాబితాలు ఇవ్వండని అడగడంలో తప్పు లేదు. కానీ నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. దీనికి ఓట్ చోరీ కారణమని అనుకోవాలా అన్నది రాహుల్ చెప్పాలి. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. నిజానికి బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పును పరిశీలిస్తే విపక్షం పట్ల ప్రజల విముఖత ప్రతిబింబించింది. లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించి నా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొం టున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. బిహార్‌లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇప్పుడు బెంగాల్ సహా అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొదలయ్యింది. బెంగాల్లో మమతా బెనర్జీ కూడా మొత్తం పక్రియనే వ్యతిరేకిస్తోంది. ఇది ఎంతవరకు సబబో ఆలోచించాలి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు.



# 65 ఎలక్ట్రిక్ బస్సులు పరుగులు

మొదటిపేజీ తరువాయి..

అందుబాటులోకి రానున్నాయి. అత్యాధునిక 'పీఎం ఈ-డ్రైవ్' పథకం కింద అతి త్వరలో ఏకంగా 2,800 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పక్రియ దశలవారీగా ఒకటి లేదా రెండు సంవత్సరాలలో పూర్తవుతుందని మంత్రి తెలిపారు. ఆర్టీసీ రవాణా వ్యవస్థను ఈవీ బస్సుల ద్వారా ముందుకు తీసుకువెళ్లి, హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఆర్టీసీ సేవలను విస్తరించడంలో భాగంగా త్వరలో 373 కొత్త ప్రాంతాలకు బస్ కనెక్టివిటీని అందిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇంటర్ సిటీ ట్రాన్స్‌పోర్టేషన్ కింద వరంగల్, ఖమ్మం, నల్గొండ వంటి చుట్టుపక్కల జిల్లాల నుండి హైదరాబాద్‌కు ఈవీ బస్సులను ప్రారంభం చేసినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ బస్సుల విస్తరణ జరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మహాలక్ష్మి పథకం అమలు ద్వారా ఆర్టీసీ వ్యవస్థ లాభాల బాట పట్టిందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆర్టీసీ కార్మికులకు భరోసా ఇస్తూ, వారి సమస్యలన్నీ అతి త్వరలో పరిష్కారమవు తాయని హామీ ఇచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహాలక్ష్మి పథకం ప్రారంభించి రెండేళ్లు పూర్తి చేసుకున్నామన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ప్రారంభించినట్లు తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్, శ్రామిక్, ఇతర సిబ్బంది ఎంతో శ్రమిస్తున్నారని.. వారందరికీ అభినందనలు చెప్పారు. ఇప్పటికీ 251 కోట్ల మంది మహిళలు.. రూ.8,500 కోట్ల విలువైన ప్రయాణాలు చేశారన్నారు. హాస్పిటల్స్, దేవాలయాలు, ఉద్యోగులు, బంధువుల ఇంటికి, స్కూళ్లకు రాకపోకలు సాగించారన్నారు. దేవాదాయ శాఖ ఆదాయం మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిందన్నారు. రెండేళ్లలో ప్రస్తుతమున్న 40శాతం బస్సులను కొనుగోలు చేయడం జరిగిందని.. ఆర్టీసీలో కొత్త రక్తం వస్తుందన్నారు. కొత్తగా డ్రైవర్లు, కండక్టర్లు, శ్రామిక్స్ వస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్టీసీ బస్సులకు మహిళలను యజమానుల చేసిందన్నారు. ఢిల్లీ లో నివాస యోగ్యం లేకుండా కాలుష్యం ఉన్న పరిస్థితి ఉందని.. ఇక్కడ అలాంటి పరిస్థితి రాకుండా రవాణా శాఖ ఈవీ పాలసీ, స్క్రాప్ పాలసీ తీసుకొచ్చిందన్నారు. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల భద్రత దృష్టిలో పెట్టుకుందన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న అనేక అంశాలు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రయాణికులకు సౌకర్యంగా ఈవీ బస్సులు సమ్మక్క సారలమ్మ జాతర, శ్రీశైలం, యాదాద్రికి రాకపోకలు సాగిస్తాయన్నారు. ప్రత్యేక బస్సులు బస్సులు, నూతన బస్ డిపోల ఏర్పాటు, బస్ స్టేషన్లను అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. 1932లో ప్రారంభించిన ఆల్బియన్ బస్సు, మధ్యలో వచ్చిన ఎర్రబస్సు, ప్రస్తుతం నడుస్తున్న ఎలక్ట్రిక్ బస్సు అక్కడ ఎగ్జిబిషన్ పెట్టినట్లు చెప్పారు. ఎయిర్‌పోర్ట్‌లో ఇబ్బందులు వచ్చినా దగ్గరలో ఉన్న ప్రాంతాలకు ఆర్టీసీ బస్సులు నడిపినట్లు చెప్పారు. ప్రజారవాణాలో మరిన్ని నిర్ణయాలు తీసుకుంటామని.. ఈవీ బస్సుల ప్రారంభోత్సవంతో నగరంలో మరింత మెరుగ్గా బస్సులు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఈవీ పాలసీని తీసుకువచ్చామని.. నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు ఈవీ, సీఎన్‌జీ, ఎల్‌పీజీ ఆటోలకు అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా నగర ప్రజలకు మంత్రి పొన్నం శుభాకాంక్షలు తెలిపారు.

# నేడే తొలివిడత పంచాయితీ పోరు

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. గురువారం జరగనున్న తొలి విడత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా విస్తృత చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. తొలి విడతలో మొత్తం 189 మండలాలు, 4,236 గ్రామపంచాయతీలు, 37,440 వార్డులు ఎన్నికల పక్రియలో భాగంగా ఉన్నాయి. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 37,562 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, తొలి విడతలో 56,19,430 మంది ఓటర్లు తమ ఓటు హక్కు




వినియోగించు కోనున్నారు. వీరిలో 27,41,070 మంది పురుషులు, 28,78,159 మంది మహిళలు, 201 మంది ఇతరులు ఉన్నారు. తొలి విడతలో 395, రెండో విడతలో 495 గ్రామాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయని చెప్పారు. ఇప్పటి వరకు తనిఖీల్లో రూ.8.2 కోట్లు సీజ్ చేశామని వివరించారు. 50వేల మంది సివిల్ పోలీసులు విధుల్లో ఉంటారని, 60 ప్లటూన్స్ బృందాలు బయటి నుంచి వచ్చాయని ఎస్ఈసీ తెలిపారు.ఎన్నికల నిర్వహణ కోసం సుమారు లక్ష మంది ఎన్నికల సిబ్బందిని నియమించామని కమిషనర్ తెలిపారు. ఇందులో 3,591 మంది రిటర్నింగ్ అధికారులు, 93,905 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. అలాగే ఎన్నికల పక్రియను పర్యవేక్షించేందుకు 2,489 మైక్రో ఆబ్జర్వర్లను నియమించారు. పారదర్శకత కోసం 3,461 పోలింగ్ స్టేషన్లలో వెబ్‌కాస్టింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 45,086 బ్యాలెట్ బాక్సులు వినియోగించనున్నారు. ఓటర్ సౌలభ్యం దృష్ట్యా 99 శాతం ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయ్యిందని కమిషనర్ వెల్లడించారు. మిగతా ఓటర్లు 'టీఎస్ ఈ-పోల్ మొబైల్ యాప్' ద్వారా కూడా తమ ఓటర్ స్లిప్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అలాగే ఓటింగ్ కేంద్రం తెలుసుకునేందుకు అదే యాప్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా ఇప్పటివరకు 3,214 ఎఫ్ఐఆర్లు నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా.. 31,428 మందిని బైండోవర్ చేసినట్లు, 902 లైసెన్స్డ్ ఆయుధాల డిపాజిట్, రూ.7.54 కోట్ల విలువైన నగదు, మద్యం, డ్రగ్స్, విలువైన లోహాల స్వాధీనం చేసినట్లు రాణి కుముదిని వెల్లడించారు. నిన్న సాయంత్రం నుంచే మద్యం దుకాణాలు మూసివేశామని ఆమె తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా 31 జిల్లాల అధికారులకు మేజిస్ట్రేట్ పవర్స్ ఇచ్చామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ఎన్నికల ప్రచారం కూడా మంగళవారం సాయంత్రం 5 గంటలతో ముగిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తూ, భయభ్రాంతులు లేకుండా ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య బలోపేతంలో ఓటు కీలకమని పేర్కొంటూ, గ్రామాల భవిష్యత్తు నిర్ణయంలో ఓటు శక్తిని గుర్తించాలని ఆమె అన్నారు. అబ్జర్వర్లు, మైక్రో అబ్జర్వర్లతో ఈ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల విధుల్లో లక్ష మందికి పైగా సిబ్బంది పాల్గొనున్నారని వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు 18 రకాల ఐడి కార్డులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఏ రకమైన ఐడి కార్డును పోలింగ్ బూత్ అధికారులకు చూపించిన ఓటు వేయవచ్చునన్నారు. ఇక మంగవారం నుంచి ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వైన్ షాపులన్నీ మూసి వేసినట్లు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు మేజిస్ట్రియల్ పవర్స్ ఇస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు ఎస్ఈసీ వివరించారు. బందోబస్తు, శాంతిభద్రతల అంశాన్ని పోలీసులు పరిశీలిస్తున్నారని చెప్పారు. పోలింగ్ పూర్తికాగానే కౌంటింగ్ జరుగుతుందన్నారు.

## నైట్ క్లబ్స్, రెస్టారెంట్స్, హోటల్స్‌లో బాణసంచా నిషేధం

మొదటిపేజీ తరువాయి..

25 మంది మృతి చెందడంతో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ నేపథ్యంలో రానున్న హాలిడే సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని గోవా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని నైట్ క్లబ్స్, రెస్టారెంట్స్, హోటల్స్‌లో బాణసంచాను నిషేధించింది. ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. సంప్రదాయక బాణసంచాతో పాటు ఎలక్ట్రానిక్ ÷ర్ వర్క్స్, నిప్పుతో చేసే ఇతర ప్రదర్శనలు, ÷ర్ గేమ్స్‌ను నిషేధించినట్లు గోవా ప్రభుత్వం వెల్లడించింది. క్రిస్మస్, న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో గోవాకు పర్యాటకుల తాకిడి పతాకస్థాయికి చేరనున్న నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యగా ఈ నిషేధం విధించినట్లు వెల్లడించింది. డిసెంబర్ 6న జరిగిన నైట్ క్లబ్ అగ్నిప్రమాదం తరువాత పర్యాటక రంగంలో ఆందోళన రేకెత్తిన నేపథ్యంలో బుధవారం ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ బుధవారం ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో భద్రతా వ్యవస్థల బలోపేతం, నిబంధనల అమలుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇటీవల నైట్ క్లబ్ అగ్నిప్రమాదం తరహా దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అన్ని డిపార్ట్‌మెంట్‌లు, టూరిజం రంగ సంస్థలు ఈ విషయంలో సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. ప్రమాదాలకు అవకాశం ఎక్కువగా ఉండే బీచ్‌లు, జలపాతాలున్న ప్రాంతాలు, పర్యాటకుల తాకిడి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అగ్నిప్రమాద నివారణకు సంబంధించిన నిబంధనల విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అనుమతించిన వేళల్లోనే మద్యాన్ని విక్రయించాలని హోటల్స్, రెస్టారెంట్స్, క్లబ్స్, నైట్ క్లబ్స్‌ను ఆదేశించారు.

## కేంద్ర సమచార, కేంద్ర విజిలెన్స్ కమిషన్ నియామకం

మొదటిపేజీ తరువాయి..

స్థాయి సమావేశం ముగిసింది. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాతో పాటు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. సుమారు 88 నిమిషాల పాటు సమావేశం జరిగింది. రాహుల్ గాంధీ పీఎంఓ కార్యాలయానికి ఒంటిగంట సమయానికి చేరుకున్నారు. 1.07 నిమిషాలకు సమావేశం ప్రారంభమైంది. సమావేశానంతరం అత్యున్నత పదవులకు మోదీ ప్రతిపాదించిన పేర్లతో విభేదిస్తున్నట్లు రాహుల్ పేర్కొంటూ లిఖితపూర్వకంగా తన అసమ్మతి నోట్‌ను అందజేశారు. కాగా, ప్రస్తుతం సీఐసీలో ప్రధాన సమాచార కమిషనర్‌తో పాటు 8 కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 30,838 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. దీనికి ముందు సీఐసీగా ఉన్న హీరాలాల్ సామరియా 65 ఏళ్లు పూర్తికావడంతో గత సెప్టెంబర్ 13న పదవీ విరమణ చేశారు. 2023 నవంబర్ 6న ఆయన సీఐసీగా నియమితులయ్యారు. కాగా, మే 21న సీఐసీ పోస్టుకోసం అడ్వర్‌టైజ్‌మెంట్ ఇవ్వడంతో 83 అప్లికేషన్లు వచ్చినట్టు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పెర్సనల్ అండ్ ట్రైనింగ్ అధికారులు తెలిపారు. సీఐసీలోని సమాచార కమిషనర్ ఖాళీలకు 161 అప్లికేషన్లు అందినట్టు ప్రభుత్వం తెలిపింది. నిబంధనల ప్రకారం, సమాచార హక్కు చట్టంలోని సెక్షన్ 12(3) కింద చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ నియామకాలకు పేర్లను ప్రధాని సారథ్యంలోని కమిటీ ఎంపిక చేసి తమ సిఫార్సులను రాష్ట్రపతికి పంపుతుంది. రాష్ట్రపతి ఆమోదం పొందిన తర్వాత నియామక ఉత్తర్వులు జారీ అవుతాయి.

## మత్తు ఇంజెక్షన్ల వ్యవహారంలో పురోగతి

హైదరాబాద్,డిసెంబర్10(ప్రజాజ్యోతి): హైదరాబాద్ నగర పరిధిలోని చాంద్రాయణగుట్ట పరిధిలో మత్తు ఇంజెక్షన్ల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. మత్తుకోసం అనస్తీషియా తీసుకుని ఇద్దరు డ్రైవర్లు మృతిచెందడంతో పోలీసులు విచారణ చేపట్టి ఇద్దరు డాక్టర్లను అరెస్ట్ చేశారు. రోగులకు ఇవ్వాల్సిన డోసు కంటే ఎక్కువ మోతాదులో మత్తు ఇచ్చినందువల్లే వారు మృతిచెందినట్టు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.ఇద్దరు ఆటోడ్రైవర్లు ఆటోలనే కుప్పకూలి మరణించడంతో.. ఈ వ్యవహారంపై పోలీసులు లోతుగా విశ్లేషించి కీలక విషయాలను వెలుగులోకి తెచ్చారు. ఇంజెక్షన్లు ఎక్కడి నుంచి వస్తున్నాయనే అంశంపై పలు ఆధారాలు సేకరించారు. రోగులకు చికిత్స చేసేందుకు వాడాల్సిన మత్తు ఇంజెక్షన్లను ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ జైపాల్ రెడ్డి బహిరంగ మార్కెట్లో అక్రమంగా అమ్ముతున్నాడు. అతడి వద్ద నుంచి ఈ ప్రమాదకర ఇంజెక్షన్లు బయటకు వెళ్లినట్టు పోలీసులు నిర్ధారించారు.

## జనావాసాల్లో చిరుత దాడి

### దాడిలో ఏడుగురికి గాయాలు

ముంబై,డిసెంబర్10(ప్రజాజ్యోతి): మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగరంలో బుధవారం చిరుత సంచారం కలకలానికి దారి తీసింది. శివ్‌నగర్ ప్రాంతంలో జనావాసాల్లోకి చిరుత దూసుకురావడంతో స్థానికులు కంగారు పడిపోయారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. ఈ ఘటనలో సుమారు ఏడుగురు గాయపడ్డారు. అయితే, ఎవరికీ ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు ఉదయం 7.30 గంటలకు చిరుత సంచారం గురించి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిందని హానరరీ వైల్డ్‌లైఫ్ వార్డెన్ అధికారి మీడియాకు తెలిపారు. దీంతో, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఆదేశాల మేరకు రేంజ్ ఫారెస్ట్ ఆఫీసర్.. ట్రాన్సిట్ ట్రీట్‌మెంట్ సెంటర్ బృందాన్ని ఘటనా స్థలానికి పంపించారు. ఉదయం 9.30 గంటల సమయంలో రంగంలోకి దిగిన సిబ్బంది చిరుతకు మత్తు మందు ఇచ్చి బంధించారు. గంటసేపట్లో ఈ ఆపరేషన్ పూర్తయ్యింది. అటవీ శాఖ సిబ్బంది చిరుతను ట్రాన్సిట్ ట్రీట్‌మెంట్ కేంద్రానికి తరలించారు. అది మగ చిరుత అని, సుమారు మూడేళ్ల వయసు ఉంటుందని తెలిపారు.ఇక ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. జనావాసాల మధ్యకు వచ్చిన చిరుత భవంతుల మధ్య దూకుతూ ఇబ్బంది పడింది. ఓ భవనంపై నుంచి మరోచోటుకు దూకే ప్రయత్నంలో పట్టుకోల్పోయి గోడను పట్టుకుని వేళ్లాడింది. కాసేపు శ్రమించి చివరకు భవనంపైకి చేరుకుంది. చుట్టుపక్కల వారందరూ మేడలపైకి ఎక్కి ఈ సన్నివేశాలను ఆశ్చర్యపోతూ చూశారు.చిరుతను బంధించామని, స్థానికులకు అపాయం తప్పిపోయిందని మహారాష్ట్ర అటవీ శాఖ మంత్రి గణేశ్ నాయక్ తెలిపారు. ఆ ప్రాంతంలో చిరుత మళ్లీ కనబడితే ఫారెస్టు డిపార్ట్‌మెంట్ అధికారులు స్థానికులను అప్రమత్తం చేస్తారని అన్నారు. చిరుత దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని తాను సందర్శించానని, వారికి ఎలాంటి అపాయం లేదని తెలిపారు

CHANGE OF NAME

I, **MOHAMMED MASOOD ALI**, S/o MOHAMMED SALEEM ALI, residing at H.No. 6-28, Shah Bazar Colony, Kodangal, Vikarabad District, Telangana – 509338, hereby state that my surname was wrongly entered as ABDUL MASOOD ALI instead of MOHAMMED MASOOD ALI in my **Passport (No. J9372730)** and **Aadhaar (No. 7913 7071 9510).** My correct name is **MOHAMMED MASOOD ALI**, S/o MOHAMMED SALEEM ALI.

CHANGE OF NAME

I, **LAVANYA SAIYIREE W/O JAKKULA SRINIVAS (old name)** born on 02-12-1984 at Adilabad hereby changing my Name and henceforth in future I would be known as **JAKKULA LAVANYA W/O JAKKULA SRINIVAS (new name)** H.No. 4-40, Kuchalapoor Talamadugu, Adilabad-504312, Telangana State.

**DECLARANT.**
**JAKKULA LAVANYA**
**W/O JAKKULA SRINIVAS**
**Place: Adilabad**
**Date: 08-12-2025**

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలి



**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాలరూరల్ డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరగనున్న పోలింగ్‌లో అరత గల ప్రతి ఒక్కరూ తమ ఓటింగ్ హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల, దండేపల్లి మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హాజీపూర్ మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం,జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్యతో కలిసి లక్షెట్టిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మొదటి విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. మొదటి విడతలో భాగంగా ఈ నెల 11వ తేదీన జిల్లాలోని జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాలలో ఏకగ్రీవం అయిన స్థానాలను మినహాయించి మిగిలిన 81 గ్రామపంచాయతీ సర్పంచ్, 514 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 2 వేల 600 మంది పోలింగ్ విధులు, 400 పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని,24 వెబ్ కాస్టింగ్ లొకేషన్ల ద్వారా 200 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణ ఉంటుందని,20 మంది సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థుల ప్రచారం ముగిసిందని, ఈ నెల 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అరత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, గత ఎన్నికలలో 85.26 శాతం ఓటింగ్ నమోదు అయిందని, ఈసారి 90 శాతం నమోదు జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని,మీడియా ప్రతినిధులు అరత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కౌసల్య రత్నం-ఆనందరావు ప్రజలకు హామీ

**పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి**



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 10 ప్రజాజ్యోతి :** గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న రత్నం కౌసల్య (ఆనందరావు) తన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు విడుదల చేశారు. గ్రామ ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతి, విద్య, వ్యవసాయం, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టితో 10 కీలక హామీలను ప్రకటించారు.

**కౌసల్య రత్నం-ఆనందరావు ప్రకటించిన 10 ముఖ్య అంశాలు :**

1. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు వంటి ప్రభుత్వ పథకాలు ఆలస్యం లేకుండా అందేలా చర్యలు.
2. ప్రతి వీధిలో వీధిదీపాలు నిరంతరం వెలిగేలా పటిష్ట వ్యవస్థ
3. రాష్ట్ర మరియు కేంద్ర బడ్జెట్ నిధులను సమన్వయం చేసి గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనుల జరుపడం.
4. గురుకుల, నవోదయ మరియు కేంద్ర విశ్వవిద్యాలయ ప్రవేశాలకు ఉచిత శిక్షణ.
5. %జూజుఖ్రాజూఊ, శ్రీజూజూఊ, అజూజూ ఖబిరిదీరీ% వంటి ప్రవేశ పరీక్షలకు ఉచిత కోచింగ్.
6. గ్రామంలో ఉచిత తాగునీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు
7. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత, రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు.
8. గ్రామ సమస్యల పరిష్కారం కోసం పిర్యాదు బాక్స్ ఏర్పాటు మరియు ప్రత్యేక కమిటీ స్థాపన.
9. గ్రామంలో ఓపెన్ పార్కు, వ్యాయామ కేంద్రం ఏర్పాటు.
10. గ్రామ నిధి ఏర్పాటు చేసి, గ్రామ కమిటీ ద్వారా పేదలకు వైద్యం, అనాధ పిల్లల దత్తత వంటి సేవా కార్యక్రమాలు.

గ్రామ అభివృద్ధి కోసం తాను నిజాయితీతో పనిచేస్తానని చెప్పిన కౌసల్య, వర్గాలను పక్కన పెట్టి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. "అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేద్దాం" అని ఆమె అభిప్రాయపడ్డారు.

# మొదటి విడత పంచాయితీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్

**– స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా శాంతియుతంగా ఎన్నికల నిర్వహణే లక్ష్యం – రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 10, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** పోలీసుల పటిష్టమైన భద్రతతో స్వేచ్ఛ, నిష్పక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు . రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జోన్ మొదటి విడత కాల్వ శ్రీరాంపూర్, కమాన్ పూర్, రామగిరి, మంథని, ముత్తారం మండలాలలోని 95 గ్రామపంచాయతీలు, 685 పోలింగ్ కేంద్రాలలో, 135 పోలింగ్ లొకేషన్స్ లలో , మంచిర్యాల జోన్ పరిధిలోని దండేపల్లి, జన్నారం, లక్షెట్టిపేట మండలాలలో 81 గ్రామపంచాయతీలు, 514 పోలింగ్ కేంద్రాలలో,143 పోలింగ్ లొకేషన్స్ మొత్తం రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధి లో 1712 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు-1174, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు- 538 ఎన్నికల ముందు రోజు, ఎన్నికల రోజు, ఫలితాలు వెల్లడించిన తరువాత ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అల్లర్లు, గొడవలు జరగకుండా ముందస్తు బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు . పెద్దపల్లి జోన్ పరిధిలో 4 (గోదావరి బ్రిడ్జ్ , ఎక్లాస్ పూర్, దుబ్బపల్లి ,గుంపుల ) మంచిర్యాల జోన్ పరిదిలో 5 (పారేపల్లి %ఒ% రోడ్,తాండూర్ ఐబి,ఇందానపల్లి ఫారెస్ట్ చెక్ పోస్ట్,గూడెం ,ఇందారం) ల వద్ద ఏర్పాటు చేసినా చెక్ పోస్ట్ లలో నిరంతరం నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసి 24 / 7వాహనాల నిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ అమలు చేయబడిన రోజు నుంచి రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నగదు 3 కేసు లలో 6 లక్షల 84 వేల 910 లక్షలు సిజ్ లిక్కర్ సంబందించి 200 కేసు లలో 1323 లీటర్లు సిజ్ చేశామని, దాని విలువ 8 లక్షల 57 వేల 553 గంజాయి 3 కేసులు 1750 గ్రామ్స్ సిజ్, దాని విలువ 87 వేల పిడియస్ రైస్ కేసు 01, 17 క్వింటాళ్లు సిజ్, దాని విలువ 30 వేలని మొత్తం విలువ 16 లక్షల 59 వేల 463 అన్నారు . రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి లో 357 కేసులలో 781 మందిని బైండోవర్ చేయడం జరిగిందని, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరిపై పై 01 ఎన్నికల ప్రవర్తన నియమా నియమావళిని ఉల్లంఘించినటువంటి కేసుల నమోదు చేయడం జరిగిందన్నారు .రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 35 గన్ లైసెన్సు కలిగినటువంటి 34 మంది గన్స్ డిపాజిట్ చేయడం జరిగిందని, 1 ట్రాన్స్ఫర్ చేయడం జరిగిందని, 30 లైసెన్సులు 47 గన్స్ బ్యాంకులకు సంబంధించినవి కలవన్నారు . మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో డీసీపీ 2, ఏసీపీ 6, సీఐ 30, ఎస్ ఐ లు – 95, ఏఎస్ ఐ / హెడ్ కానిస్టేబుల్- 270, కానిస్టేబుల్ – 520, హోం గార్డ్స్ – 240, ఆర్మ్డ్ సిబ్బంది – 170, క్యు ఆర్ టి టీమ్స్ -72, మిగతా సిబ్బంది 200 సుమారు 1600 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు . రామగుండం కమిషనరేట్ పరిధిలో జరగబోయే మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు విస్తృతమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు, ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు . కంట్రోల్ రూమ్, క్విక్ రెస్పాన్స్ టీమ్స్, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద స్ట్రైకింగ్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు సిద్ధంగా ఉన్నాయని, పోలీస్ పికెట్లు, మొబైల్ ప్యాట్రోలింగ్ ఏర్పాటు చేశా మని తెలిపారు. గుంపులుగా తిరగడం, గొడవలకు, బెదిరింపులకు, దాడులకు పాల్పడడం, డబ్బు, మద్యం, బహుమతుల పంపిణీ, ఓటర్లను ప్రభావితం చేసే చర్యలకి పాల్పడడం నిబంధనలకు విరుద్ధమని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా, దైర్యంగా స్వేచ్ఛయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు

# నేడే మొదటి విడత పంచాయతీ ఎన్నికలు

- ఎన్నికల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు
- ఎన్నికల సమయంలో చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేదు
- అధికారులు, సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు
- జారీ చేసిన జిల్లా ఎస్పీ






**నిర్మల్, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలో రేపు జరగనున్న మొదటి విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టామని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మామడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన బందోబస్తు స్కీమ్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక దిశానిర్దేశాలు జారీ చేశారు. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలు క్షుణ్ణంగా పర్యవేక్షించేలా బలగాల నియోజకవర్గాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల కేంద్రాల వద్ద క్రిటికల్, సాధారణ, అత్యంత సున్నిత ప్రాంతాలుగా గుర్తించి, అదనపు బలగాలను మోహరించినట్లు వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టంచేశారు. ప్రజలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.జిల్లాలోని అన్ని పోలీసు అధికారులకు, బందోబస్తు సిబ్బందికి తమ తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలని, ప్రజాస్వామ్య పండుగ అయిన ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించే దిశగా కట్టుదిట్టంగా పని చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డాజి.జానకి షర్మిలతో పాటు అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి,భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీన, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# భైంసాలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ

– ప్రతీ ఫిర్యాదుపై తక్షణ స్పందన
– బాధితులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులకు ఆదేశం






**నిర్మల్, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా భైంసాలో ఈరోజు ఎస్పీ డా.జి.జానకి షర్మిల భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ.సందర్భంగా భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జిదారుల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు. ఫిర్యాదుదారుల ఎదుటే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, బాధితులకు చట్టపరంగా అవసరమైన సహాయాన్ని వెంటనే అందించాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**కుటుంబ వివాదాల పరిష్కారంలో షీ టీం పాత్ర :** ఈ కార్యక్రమంలో వచ్చిన కొన్ని కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా కుటుంబాలు తిరిగి కలుసుకోవడం జరిగింది. ప్రజలు నిర్మల్ వరకు రావడం కష్టంగా ఉండగా, భైంసా లోనే కౌన్సిలింగ్ కల్పించడంపై ఎస్పీ చూపిన ఆలోచనను బాధితులు సంతృప్తిని వ్యక్తం చేశారు.

**పెండింగ్ ఫిర్యాదులపై సమీక్ష :** ఈ సందర్భంగా గతంలో గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల పరిష్కార స్థితి, ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వేగంగా పరిష్కరించాలన్నారు.

## కలెక్టరేట్ ఏరియా వాకర్స్ హెల్త్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కస్తూరికి సన్మానం



**మంచిర్యాల, 10, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఏరియా వాకర్స్ హెల్త్ క్లబ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, విశ్రాంత వ్యవసాయ విస్తరణ అధికారి కస్తూరి నాగేశ్వర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మంచిర్యాల జిల్లా అసోసియేట్ అధ్యక్షునిగా ఎన్నికల్లో గెలుపొందిన సందర్భంగా వారిని బుధవారం ఉదయం వాకింగ్ అనంతరం హెల్త్ క్లబ్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుండేటి యోగేశ్వర్, వాకర్స్ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సంపత్ కుమార్, శ్యాంసుందర్, జి ,వెంకటేశం, అక్కల రమేష్, సాయి, భాగ్యలక్ష్మి శాలువాతో, పుష్పగుచ్చంతో సన్మానం చేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నిగర్విగా. నిత్యం వ్యాయామం చేస్తూ అందరితో కలివిడిగా ఉండేటువంటి నాగేశ్వర్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలనీ ఆకాంక్షించారు.

## చలి మొదలవుతున్నా గరం కోట్లు ఇవ్వరా....?

**సిఐటియు నాయకులు గుల్ల బాలాజీ**




**మంచిర్యాల, 10, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** ప్రతి సంవత్సరం కార్మికులకు ఇచ్చే గరం కోట్లు వాన కోట్లు చలి మొదలైనప్పటికీ ఇంతవరకు ఇవ్వకపోవడం కార్మికుల ఓట్లతో గెలిచిన ప్రాతినిధ్య సంఘాలు ఇప్పించకపోవడం వారి చేతగానితనానికి నిదర్శమని శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షులు గుల్ల బాలాజీ విమర్శించారు. సర్ఫేస్‌లో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి ట్రామర్, హాలర్ ఆపరేటర్, మ్యాన్వే, లాంప్ రూమ్, బిట్ షార్పనర్, ఇతర కార్మికులకు చలికాలంలో గరం కోట్లు ఇవ్వాల్సి ఉండగా చలి మొదలవుతున్న ఇప్పటివరకు ఇవ్వడం మొదలు పెట్టలేదని, సెక్యూరిటీ సిబ్బందికి కూడా వర్షాకాలంలో వాన కోట్లు ఇవ్వకుండా వర్షాకాలం అయిపోయిన తర్వాత ఇచ్చిన యాజమాన్యం, కార్మికుల సెల్ ఫోన్లు వస్తువులు, హెల్మెట్ లు భద్రపరుచుకోవడానికి అన్ని గనుల మీద లాకర్లను ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సంక్షేమం పైన దృష్టి పెట్టాలని. సింగరేణి లెవల్లో సేఫ్టీ వీక్ నడుస్తున్న సందర్భంగా అన్ని గనుల కార్మికుల రూములలో వైట్ వాష్ బాయ్ ను ఈసారి అయినా అన్ని రూములలో వైట్ వాష్ చేపించి క్లీనింగ్ చేపించాలన్నారు.

## గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో భాగంగా పాల్గొన్న వైద్య సిబ్బంది, వైద్యులు





**మంచిర్యాల, 10, డిసెంబర్, (ప్రజాజ్యోతి) :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆదేశానుసారము బుధవారం గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల్లో బుధవారం గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో భాగంగా వైద్య భాగంగా పాల్గొన్నారు. వైద్య సిబ్బంది వైద్యులు, ఆశ ఆరోగ్య కార్యకర్తలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హాజీపూర్ మరియు మండలంలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ అప్పల ప్రసాద్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సందర్శించి తగు సూచనలు జారీ చేశారు. మండలంలోని వెంకట్రావు పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో నిర్వహించిన వైద్య శిబిరమును, అదేవిధంగా హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశ ఆరోగ్య కార్యకర్తల సమీక్ష సమావేశం డిస్ట్రిబ్యూషన్ పాయింట్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఆఫీసర్ మాట్లాడుతూ, పనిచేసే సిబ్బంది ఉదయం ఆరు గంటలకు పోలింగ్ స్టేషన్లలో రిపోర్టు చేయాలని సమయపాలన పాటించాలని అదేవిధంగా యూనిఫామ్‌ను ఉంచుకోవాలని మొబైల్ ఫోన్లను తీసుకువెళ్లరాదన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అప్పల ప్రసాద్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ లహరి వైద్యాధికారి బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి, లక్ష్మణ స్వామి హెచ్ఈఓ, రఘుపతి సిహెచ్ఓ పాల్గొన్నారు.

## ఎన్నికల సామగ్రి పంపిణీ పకడ్బందీగా చేయాలి

**: కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే**





**ఆసిఫాబాద్ టోన్ డిసెంబర్ 10 ప్రజాజ్యోతి :** పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామగ్రిని పకడ్బందీగా పంపిణీ చేయాలని ఆసిఫాబాద్? జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు. వాంకిడిలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని మంగళవారం అడిషనల్ కలెక్టర్లు దీపక్ తివారీ, ఎం.డేవిడ్?తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 11న సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించే ఎన్నికల కోసం సామగ్రి పంపిణీ కేంద్రంలో ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల్లో వినియోగించే సామాగ్రిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో రద్దీ లేకుండా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బంది కోసం పంపిణీ కేంద్రంలో హెల్ప్?డెస్క్?లు ఏర్పాటు చేయాలని సూచించారు.

## హోరా హోరీ సర్పంచ్ నువ్వా.. నేనా..

– పోటాపోటీగా ఎన్నికల ప్రచారం
– ఓటర్లను ప్రసన్నం చేసుకోవడంలో బిజీ గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల వ్యూహాలు
జపల్లెల్లో ఊపందుకున్న రాజకీయ వేడి





**మామడ డిసెంబర్ 11 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం హోరా.. హోరీగా సాగుతుంది. పల్లె పగ్గాలు చేజిక్కించుకునేందుకు అభ్యర్థులు ఎవరికి వారు వ్యూహ ప్రతివ్యూహాలు రచిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రత్యర్థులను ఓటమిపాలు చేసేందుకు తమదైన శైలిలో కృషి చేస్తున్నారు. సర్పంచ్ నువ్వా.. నేనా అనే విధంగా పోటీ తత్వంతో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తుండటంతో పల్లెల్లో రాజకీయ వేడి ఊపందుకుంది.

# అపరిశుభ్రతతో ప్రజల ప్రాణాలతో చెలగాటం

## - ఫ్రెండ్స్ కేఫ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి - హిందూ వాహిని ఆందోళన

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 10: (ప్రజా జ్యోతి): వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న ముజిబ్, రహమాన్ యజమానుల ఆధ్వర్యంలోని ఫ్రెండ్స్ కేఫ్ లో తీవ్రమైన అపరిశుభ్రత పాటిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. హిందూ వాహిని జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ నెల 6వ తేదీ శనివారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో హోటల్‌లో వంట మరియు ఇతర పనులు చేసే వ్యక్తి, హోటల్




ప్రాంగణంలోనే పూరీలు, ఇడ్లీలు, బిర్యానీ తయారు చేసే స్థలంలో బాత్రూమ్‌కు వెళ్లి (మలం) చేసిన అనంతరం చేతులు కడగకుండానే, 7వ తేదీ ఆదివారం ఉదయం టిఫిన్ తయారీకి సిద్ధం చేస్తున్న ఆహార పదార్థాలను చేతులతో కలిపినట్లు తెలిపారు. ఈ విషయమై అతడిని ప్రశ్నించగా, "ఇంటికి వెళ్లి కడుక్కుంటాను" అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు అరుణ్ గౌడ్ తెలిపారు. ఈ ఘటనను ఆహార నియంత్రణాధికారి నీలిమ దృష్టికి తీసుకెళ్లేందుకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోయిందని ఆరోపించారు. దీంతో స్థానిక మున్సిపల్ అధికారులకు సమాచారం అందించగా, వారు వెంటనే స్పందించి హోటల్‌కు తాళాలు వేయించినట్లు తెలిపారు. ఇలాంటి క్షమించరాని నేరానికి కేవలం ఫైన్ విధించి సరిపెట్టకుండా, శాశ్వతంగా సీజ్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయాలని హిందూ వాహిని జిల్లా శాఖ తరఫున డిమాండ్ చేశారు. అదేవిధంగా పట్టణంలో అపరిశుభ్రత పాటించకుండా నడుస్తున్న ఇతర హోటళ్లపైన కూడా విస్తృత తనిఖీలు చేపట్టి, ప్రజల ఆరోగ్యంతో ఆడుకునేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్ కిమ్య నాయక్ కు వినతిపత్రం అందజేశారు.

# శాంతియుత ఎన్నికల కోసం సిద్ధం

## పంపిణీ కేంద్రాల పర్యటనలో కీలక సూచనలు చేసిన ఎస్పీ దరావత్ జానకి

## - ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాల పరిశీలన ం పోలీసు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు

మహబూబ్ నగర్ డిసెంబర్ 10 ( ప్రజా జ్యోతి బ్యూరో ) స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి బుధ వారం బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ పంపిణీ ప్రక్రియ, సిబ్బంది హాజరు,





భద్రతా ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి కీలక సూచనలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ పోలింగ్ రోజున ప్రతి పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో శాంతి - భద్రతల పరిరక్షణకు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలను ప్రభావితం చేసే ప్రయత్నాలు, గుంపులుగా తిరగడం, గొడవలు వంటి ఘటనలను వెంటనే అరికట్టాలని స్పష్టం చేశారు.

ఎస్పీ జానకి చేసిన ముఖ్య సూచనలు : - పోలింగ్ రోజున ప్రతి పోలీస్ ఉద్యోగి వేగంగా, చురుకుగా స్పందించాలి. - ఎన్నికల సామగ్రి పంపిణీ సమయంలో ఆలస్యం జరగకుండా సమయపాలన పాటించాలి. - పోలింగ్ కేంద్రాల వద్ద తటస్థత, నిష్పాక్షికత అత్యవసరం. - ఓటర్లకు అసౌకర్యం కలగకుండా కేంద్రాలలో క్రమశిక్షణను పాటించాలి.

- వృద్ధులు, వికలాంగులకు అవసరమైన సహకారం అందించాలి.
- అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే తనిఖీ చేసి అధికారులకు నివేదించాలి. - ఏ చిన్న అంశమైనా పై అధికారులకు ఆలస్యం చేయకుండా సమాచారం చేరవేయాలి. - పోలింగ్ పూర్తయ్యేంత వరకు విధుల్లో నిబద్ధతతో ఉండాలని ఆదేశించారు.

ఎన్నికలు ప్రశాంతంగా, అవాంఛనీయ ఘటనలేమీ లేకుండా సాగేందుకు పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, సీసీ ఎస్ ఇన్స్పెక్టర్ పరమేశ్వర్ గౌడ్, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామ పంచాయితీ ఎన్నికలను విజయవంతం చేసేందుకు ఆయా విధులు నిర్వహించే



అధికారులు పోలింగ్ ను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఆవరణలో గద్వాల మండలానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రిసైడింగ్ అధికారులు,ఇతర సిబ్బంది తమకు ఇచ్చే పోలింగ్ సామాగ్రిని చెక్ లిస్ట్ లో సరిచూసుకోవాలని,ఏమైనా సామాగ్రి లేకుంటే వెంటనే రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకొస్తే ఇవ్వడం జరుగుతుందన్నారు.ఆయా గ్రామ పంచాయతీలలోని పోలింగ్ స్టేషన్లకు వెళ్లాక ఇబ్బంది పడకుండా పోలింగ్ నిర్వహణకు అవసరమైన ప్రతి ఒక్క వస్తువును ప్రిసైడింగ్ అధికారులు తమ వద్ద ఉంచుకోవాలన్నారు.స్పెషల్ కౌంటర్లో బ్యాలెట్ పేపర్స్ తో పాటు పోలింగ్ కు అవసరమైన వివిధ ఫారాలను,కవర్లను,ఇతర సామాగ్రిని పరిశీలించి తగు సూచనలు చేశారు.పోలింగ్ విధులు నిర్వర్తించే అధికారులు డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో రిపోర్టింగ్ చేశాక రూట్ వారీగా సంబంధిత గ్రామ పంచాయతీలకు పోలింగ్ మెటీరియల్ తో వెళ్లేందుకు జోనల్ అధికారులు సహకరిస్తారన్నారు.పోలింగ్ నిర్వహణకు ఇదివరకే శిక్షణ పూర్తి చేసుకున్న ప్రిసైడింగ్,అసిస్టెంట్ ప్రిసైడింగ్,ఇతర పోలింగ్ అధికారులకు ఇంకా ఏమైనా సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలన్నారు.ప్రిసైడింగ్




అధికారులు సాయంత్రంలోగా తమకు కేటాయించిన ఆయా గ్రామ పంచాయతీల పోలింగ్ కేంద్రాలకు చేరుకొని గురువారం ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.పోలింగ్ విధులు నిర్వహించే అధికారులు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీలకు వాహనాల్లో తరలి వెళ్లే సమయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసి తిరిగి రిసెప్షన్ కేంద్రానికి వచ్చేవరకు అవసరమైన పోలీస్ బందోబస్తు నియమించినట్లు చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జడ్పీ డిప్యూటీ సీఈవో నాగేంద్రం,గద్వాల ఎంపీడీవో శైలజ,తహసిల్దార్ మల్లికార్జున్,ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్,ఇతర అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మంథన్ గోడ్ లో జోరుగా ఇంటిటి ఎన్నికల ప్రచారం

## నన్ను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా -కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కలాల్ రాజేందర్ గౌడ్

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి):** నారాయణ పేట జిల్లా మఖ్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన కలాల్ రాజేందర్ గౌడ్ కు కేటాయించిన బ్యాట్ గుర్తులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు తన అనుచరులతో కలిసి కలాల్ రాజేందర్ గౌడ్ గడపగడపకు వెళ్లి తన గుర్తును చూయించి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ మంథన్ గోడ్ గ్రామంలోని కుమ్మరి వాడలో ప్రధాన సమస్యలైనా డ్రైనేజ్,రోడ్లు,మురికి కుంటల సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రజా పాలనలో భాగంగా మంత్రి వాకిటి శ్రీహరి సహకారంతో గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. కావున మంథన్ గోడ్ గ్రామ ప్రజలు తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను





కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య గౌడ్,కృష్ణ ముదిరాజ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులు బుగ్గప్ప,బోడి మంజుల, నాగజ్యోతి,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలింగ్ జరిగే మండలాల్లో స్థానిక సెలవు:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో విడతల వారీగా ఎన్నికలు జరిగే ఆయా మండలాల్లో పోలింగ్ రోజున అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు,పోలింగ్ ముందు రోజు మరియు పోలింగ్ రోజు విద్యా సంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడతలో ఎన్నికలు జరిగే గద్వాల,ధరూర్,గట్టు,కేటీ దొడ్డి మండలాల్లో పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు ఇస్తున్నట్లు తెలిపారు.రెండవ విడతలో ఐజ,మల్దకల్,రాజోలి,వడ్డేపల్లి మండలాల్లో పోలింగ్ జరిగే ఈనెల 14న ఆదివారం,ముందు రోజు 13న రెండవ శనివారం సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొన్నారు.మూడవ విడతలో ఎన్నికలు జరిగే ఆలంపూర్,ఇటిక్యాల, ఎర్రవల్లి,ఉండవల్లి మరియు మానవపాడు మండలాల్లో పోలింగ్ రోజు ఈ నెల 17వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు,ముందు రోజు 16వ తేదీన అన్ని విద్యాసంస్థలకు సెలవులు ఉంటాయని కలెక్టర్



పేర్కొన్నారు.సెలవులను వినియోగించుకొని ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

# ఓటింగ్ కోసం18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా చూపవచ్చు:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల డిసెంబర్ 10(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఈ నెల 11,14,17 తేదీలలో మూడు విడతల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళేటపుడు18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని తమ వెంట తీసుకెళ్లాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బి.యం. సంతోష్ సూచించారు. 1) ఓటర్ కార్డు,2) ఆధార్ కార్డు,3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు,4)ఫోటోతో కూడిన పోస్ట్ ఆఫీస్/బ్యాంక్ పాస్ బుక్,5) కార్మిక మంత్రిత్వ శాఖ ఇచ్చిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు,6)డ్రైవింగ్ లైసెన్స్,7) పాన్ కార్డ్,8) ఫోటోతో కూడిన ఎస్సీ, ఎస్టీ,బీసీ కుల ధృవీకరణ పత్రాలు,9) ఇండియన్ పాస్పోర్ట్,10) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్,11)కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలచే జారీ చేయబడిన ఉద్యోగ గుర్తింపు కార్డు,12) ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఇచ్చిన అధికారిక గుర్తింపు కార్డు,13) దివ్యాంగుల గుర్తింపు కార్డు,14) పట్టాదార్ పాస్ పుస్తకం,15) రేషన్ కార్డు,16) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ పత్రం,17) ఫ్రీడం ఫైటర్ ఐ.డీ కార్డ్,18) ఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్.పీ.ఆర్ స్మార్ట్ కార్డు.పై వాటిలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని కలెక్టర్ సూచించారు.ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలని కలెక్టర్ సంతోష్ కోరారు.



# పేదల ఆరాధ్య దైవం పండుగ సాయన్న

## వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి ఘనంగా నివాళులు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాబిన్ హుడ్, పేద ప్రజల ఆరాధ్య దైవం పండుగ సాయన్న అని.. సమాజంలో అట్టడుగు వర్గాల కోసం కృషిచేసిన మహనీయుడు పండుగ సాయన్న అని మక్తల్ మత్స్య పారిశ్రామిక



సంఘం అధ్యక్షులు కోళ్ల వెంకటేష్ అన్నారు. పండుగ సాయన్న వర్ధంతి పురస్కరించుకొని బుధవారం రోజు మక్తల్ పట్టణంలోని మత్స్య పారిశ్రామిక భవనంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ భూస్వాములు పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి పేద ప్రజలకు సంపాదన పంచిపెట్టి, బహుజన గుండెల్లో ఆరోగ్య దైవంగా పండుగ సాయన్న నిలిచారని కొనియాడారు. నేటికీ పల్లెల్లో పండుగ సాయన్న పేరిట పాటలను ప్రజలు పాడుకుంటూ... వాటి రూపంలో ఆయన సజీవంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకటేష్, గుంతల శివకుమార్, చీరాల నరసింహమూర్తి, కున్ని నాగేందర్, కావలి రాజేందర్, వాకిటి హన్మంతు,కావలి బుజ్జప్ప, సాయిలు బుజ్జప్ప, మామిళ్ల పృథ్వీరాజ్, కల్లూరి గోవర్దన్, తదితరులు పాల్గొన్నారు.

# గండంపల్లి గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి జోరుగా ఇంటింటి ప్రకారం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి): నారాయణ పేట జిల్లా మఖ్తల్ మండలం గడ్డంపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన యం.సౌరమ్మ వార్డ్ మెంబర్ అభ్యర్థులతో కలిసి తనకు కేటాయించిన కత్తెర గుర్తుగల నమూనా బ్యాలెట్ పత్రాన్ని



ఓటర్లకు చూయిస్తూ మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గెలిపించాలని కోరుతూ జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆపై నమ్మకం పెట్టి ఒక్క అవకాశం ఇస్తే మన గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం చేసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి యం. సౌరమ్మతో పాటు వార్డ్ మెంబర్ అభ్యర్థులు నాగేష్, సుభద్రా, అయ్యప్ప, నారాయణ, వెంకటేష్,అనిత,రాయప్,సౌరన్న, గుండప్ప,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా



**శాయంపేట డిసెంబర్ 10 ప్రజాజ్యోతి :** మండలంలోని హుస్సేన్ పల్లి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగుల గాని లక్ష్మణ్ రావు పార్టీ పదవికి రాజీనామా చేశారు. లక్ష్మణ్ మాట్లాడుతూ రాజీనామా లేఖను మండల పార్టీ అధ్యక్షులకు పంపినట్లు తెలిపారు. వ్యక్తిగత కారణాల వల్ల పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు తెలిపారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

- నీరుకుళ్ళ భరిలో యువ నాయకురాలు
- అన్ని వర్గాల ప్రోత్సాహంతో ముందుకు
- యువతకు ఉపాధి అవకాశాలే లక్ష్యం
- మాజీ ఎమ్మెల్యే చల్లా ఆశీర్వాదంతో ముందుకు





**ఆత్మకూరు, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** గ్రామాభివృద్ధి లక్ష్యంగా మహిళలు కూడా నాయకత్వ బాధ్యతల్లో ముందుకు రావాలని సమాజం కోరుతున్న తరుణంలో, ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన శ్రీమతి తడక నీరజ సర్పంచ్ పదవికి తన నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలోని అన్ని వర్గాలను కలుపుకొని గ్రామ అభివృద్ధికి ముందుకు వచ్చింది. పారదర్శక పరిపాలన, శుభ్రమైన గ్రామం, సుందరమైన గ్రామం, యువత అభివృద్ధి, మహిళా సాధికారత, తాగునీరు, రోడ్లు, లైటింగ్ వంటి ప్రాథమిక అవసరాల పురోగతి కోసం పనిచేస్తానని ఆమె చెప్పింది. గ్రామ ప్రజల ఆశీర్వాదం, మహిళల మద్దతుతో విజయం సాధించి గ్రామ అభివృద్ధికి తన సేవలను అంకితం చేస్తానని అభ్యర్థి తెలిపారు. నామినేషన్ దాఖలు సమయంలో పెద్ద సంఖ్యలో మహిళలు, యువత, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు ఆమెకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఎన్నికల్లో విజయం కోసం గ్రామంలోని అన్ని వర్గాలు పాటుపడుతున్నాయి.

## పోలింగ్ సక్రమంగా జరిగేలా చూడాలి - డిఎస్పీ నారాయణ నాయక్



**మొగుళ్ళ పల్లి ప్రజాజ్యోతి(డిసెంబర్ 10) :** పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ సక్రమంగా జరిగేలా చూడాలని డిఎస్పీ నారాయణ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా బందోబస్త విధులకు వచ్చినటువంటి పోలీసు సిబ్బందికి స్థానిక పోలీసు స్టేషన్‌లో చిట్యాల సిఐ మల్లేష్ యాదవ్ తో ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రం వద్ద చేయాల్సినటువంటి విధుల గురించి సూచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద డ్యూటీ పడినటువంటి సిబ్బంది కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలాన్నారు. అనుకొని సంఘటన జరిగినప్పుడు సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కమిషన్ సూచనలకు లోబడి విధులు నిర్వహించాలాన్నారు. మండలంలో ఈ సాధారణ ఎన్నికలు సక్రమంగా జరగడానికి సుమారుగా 300 మంది పోలీస్ సిబ్బందికి బందోబస్తు విధులు కేటాయించిన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మొగులపల్లి, చిట్యాల టేకుమట్ల ఎస్ఐలు బి అశోక్, శ్రవణ్ కుమార్, సుధాకర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

**- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరుగనున్న గ్రామపంచాయతీ మొదటి విడత ఎన్నికలను శాంతియుతం, పారదర్శకం, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మొత్తం 570 మంది పోలీసు అధికారులు సిబ్బందితో మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావు లేకుండ అధికారులు, సిబ్బంది పూర్తిగా అప్రమత్తంగా, క్రమశిక్షణతో పనిచేయాలనీ బందోబస్తు సిబ్బందికి అన్ని స్పష్టమైన ఆదేశాలు ఇప్పటికే జారీ చేశామని ఆయన అన్నారు.జిల్లాలోని గణపురం, రేగొండ, గోరుకొత్తపల్లి, మొగలపల్లి మండలాలలో ఏకగ్రీవం అయిన 5 గ్రామపంచాయతీలను మినహాయించి, మొత్తం 86 గ్రామపంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలు పరిశీలన





**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (డిసెంబర్ 10) :** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా మండలాల్లో పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకులు ఫణీంద్రతో పాటు వేర్వేరుగా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,ఆర్ డి ఓ రవి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా పూర్తయ్యేలా ప్రతి దశలో నిబంధనలు పాటించాలని సూచించారు. పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న మెటీరియల్‌ను పూర్తిగా సక్రమంగా అందించాలని, సిబ్బంది మెటీరియల్ పరిశీలించాలని తెలిపారు. మెటీరియల్ పంపిణీ కేంద్రాల్లో ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, పోలింగ్ రోజు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా ఎన్నికలు జరిగేలా అవసరమైన సూచనలు చేశారు. సిబ్బంది విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సునీత,ఎంపిడిఓ సురేందర్ పాల్గొన్నారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను పరిశీలించిన సాధారణ పరిశీలకులు, జిల్లా కలెక్టర్

**రాయపర్తి డిసెంబర్ 10 ప్రజాజ్యోతి :** గ్రామ పంచాయతీ మొదటి విడత ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ నిమిత్తం ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు బాలమాయాదేవితో కలసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం సందర్శించారు. వరంగల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని రాయపర్తి జెడ్పిహెచ్ఎస్‌లో, ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎన్నికల సామాగ్రి పంపిణీ తీరు తెన్నులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు ఇతర అన్ని వసతులు ఏర్పాటు చేయగా, పీ.ఓ, ఓ.పీ.ఓలతో కూడిన బృందాలన్నీ హాజరయ్యారా లేదా కలెక్టర్ ఆరా తీశారు. ఎలాంటి లోటుపాట్లు,



గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని హితవు పలికారు. పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే తమ దృష్టికి తేవాలని ఆర్ఓలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో ఏర్పాటుచేసిన గ్రీన్ పోలింగ్ స్టేషన్లను సాధారణ పరిశీలకులు, కలెక్టర్‌లు పరిశీలించారు. ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా పరిశ్రమల అధికారి నరసింహమూర్తి, నోడల్ అధికారులు సురేఖ, రవీశంకర్, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, స్థానిక అధికారులు ఉన్నారు.



## జఫర్ గడ్ మండల కేంద్రంలో పోలీసుల కవాతు



**జఫర్ గడ్, ప్రజాజ్యోతి (డిసెంబర్ 10) :** పంచాయతీ పోరుకు అంతా సిద్ధం కాగా జనగామ జిల్లా పోలీస్ కమిషనర్ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రం లోని మెయిన్ రోడ్ గాంధీ సెంటర్ మీదుగా పలు వీధులలో పోలీస్ బేటాలియన్ తో కవాత్ చేశారు.తదనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు ఈ సందర్భంగా డిసీపీ రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ రేపు జరుగపోయే తొలివిడత పంచాయతీ ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎన్నికలు సజావుగా సాగడం కోసం అన్ని గ్రామాల్లో పోలీసు బందోబస్తు మధ్య ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్, సాయంత్రానికి ఫలితాలు వచ్చే వరకు ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బందోబస్త్ పగడ్బందిగా నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు నాగరాజు అంబటి నర్సయ్య సీఐలు శ్రీనివాస్ రావు సంతోష్ కుమార్ జఫర్ గడ్ ఎస్ఐ.రమారావు మరియు ఇతర మండలాల ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు శాంతి యుతంగా జరిగేలా కృషి చేయాలి

**- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (డిసెంబర్ 10) :** మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ సూచించారు. బుధవారం మండలకేంద్రంతో పాటు ఇస్సిపేట సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. ఎన్నికల నియమావళిని అతిక్ర మించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగేందుకు అభ్యర్థులు, రాజకీయ నాయకులు, స్థానిక ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు.



## అభివృద్ధికి పట్టం కట్టండి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి ఎమ్మెల్యే జిఎస్ఆర్

**చిట్యాల(ప్రజాజ్యోతి) డిసెంబర్ 10 :** అభివృద్ధికి పట్టం కట్టి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండని నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే జిఎస్ఆర్ కోరారు బుధవారం మండలంలోని లక్ష్మీమ్ పూర్ తండా, ఒడితల, కొత్తపేట, జడల్ పేట, నైన్ పాక, చల్లగరిగ గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ మండల నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో నాయకులు, గ్రామస్తులు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ తీసి, గ్రామ కూడళ్లలో ఏర్పాటు చేసిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే చాలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. గ్రామాల్లో నాయకులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థుల గెలుపు కొరకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు.



కాంగ్రెస్ పాలనలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.

## ఓటు ఆయుధాన్ని సక్రమంగా వినియోగిద్దాం

**- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్**



**హసన్‌పర్తి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో రాజ్యాంగ వజ్రోత్సవాలలో భాగంగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమం అంబేద్కర్ విగ్రహం ముందు డిబిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూః భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు బిక్షగా కాదని, అవి ప్రజల హక్కులేనని స్పష్టం చేశారు. దళిత హక్కులే నిజమైన మానవ హక్కులని అందరూ చేతులెత్తి నినదించాలన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన ఓటు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ దుర్వినియోగం కాకుండా, మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు ఓటును సమర్ధవంతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం వంటి మౌలిక హక్కులను కాపాడుకోవడం మనందరి బాధ్యతగా పేర్కొన్నారు. మనుష్యుని మనిషిగా చూడనిరాకరించిన మనుధర్మ వ్యవస్థలో ఇప్పటికీ చోటుచేసుకునే మానవ హక్కుల ఉల్లంఘనలను ఎదుర్కొనడానికి అందరూ ఐక్యంగా ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, నాయకులు శ్రీనివాస్, కుమార్, రాజు, కిరణ్, మరియ, సుశీల, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయం సాధిస్తేనే గ్రామాభివృద్ధి

**- మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**



**పరకాల, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. బుధవారం కామరెడ్డిపల్లిలో కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి చిర్ర అనిత రాజయ్య తరఫున ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఫుట్‌బాల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి చిర్ర అనితను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు. గ్రామాలు పలు రంగాలలో పురోగతి సాధించాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే శక్తివంతమైన ప్రత్యామ్నాయం అని పేర్కొన్నారు. ప్రజాపాలనను లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషి చేస్తున్నారని, వారు బలపరిచిన అభ్యర్థులను ఒకతాటి మీద నిలబెట్టి గెలిపించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి పట్ల అంకితభావంతో ముందుకు వచ్చిన చిర్ర అనితను "మీ ఇంటి ఆడబిడ్డ"గా భావించి విజయం అందించాలని బిక్షపతి కోరారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ గ్రామ ప్రచార ఇంచార్జ్ బండి శ్రీధర్, నేతలు మెరుగు శ్రీశైలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుడా ఛైర్మన్ ఇనగాల ప్రచార సభలు



**పరకాల, డిసెంబర్ 10, ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారానికి కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై మద్దతు తెలిపారు. నీరుకుళ్ళ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నీలం విజయలక్ష్మి-రాజు గెలుపు కోసం ఆయన గ్రామస్తులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. అలాగే పెంచికల పేటలో పార్టీ అభ్యర్థుల విజయానికి మద్దతుగా ఓటర్లను ఆశీర్వాదాలు ఇవ్వాలని కోరారు. పరకాల మండలం పోచారం గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి పెంతల మధుకర్ విజయం కోసం ప్రచారం చేసి, అక్కడ స్థానిక సమస్యల పరిష్కారం కోసం పార్టీ ఇచ్చే హామీలను ప్రజలకు వివరించారు. అదే విధంగా వెల్లంపల్లిలో పార్టీ అభ్యర్థికి అనుకూలంగా ఇంటింటా తిరిగి ప్రచారంలో పాల్గొన్నారు. తరువాత పెద్దాపురం గ్రామానికి వెళ్లిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నిన్న అనారోగ్యంతో మరణించిన గ్రామస్తుడు ముస్కు లక్ష్మయ్య పార్థివ దేహానికి పూలమాల అర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పరామర్శించి ఓదార్చారు.

## అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ గెలవాల్సిందే..

**- ప్రజల పక్షాన మనోహర్. - బిఆర్ఎస్ వేల్లంపల్లి ఇంచార్జ్ గంట కళావతి.**



**పరకాల, డిసెంబర్ 10, (ప్రజాజ్యోతి) :** పరకాల మండలం వేల్లంపల్లి గ్రామంలో అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏకు మనోహర్ రింగు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బిఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు, వేల్లంపల్లి బి ఆర్ ఎస్ ఎన్నికల ఇంచార్జ్ గంట కళావతి పేర్కొన్నారు. బుధవారం వేల్లంపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో ప్రచారంలో ఆమె పాల్గొని గ్రామంపై పట్టు ఉన్న యువకుడు ప్రజల పక్షాన నిలబడ్డ ఏకు మనోహర్ రింగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయడంతో గ్రామస్తులు మనోహర్ కు మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్నారని తెలిపారు. ఈ ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కత్తెర గుర్తుకు ఓటెయ్యండి సనత్‌ను గెలిపించండి

**- ఏఎంసీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి**





**పరకాల, డిసెంబర్ 10, (ప్రజాజ్యోతి) :** అలియాబాద్ గ్రామ సర్పంచ్ గా శాతరాశి సనత్ కుమార్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పరకాల మాజీ ఏఎంసీ చైర్మన్ బండి సారంగపాణి గ్రామ ప్రజలను కోరారు. బుధవారం అలియాబాద్ గ్రామంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి సనత్ కుమార్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామంలో నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజల కోసం పనిచేస్తున్న సనత్ కుమార్ లాంటి నాయకుడు సర్పంచిగా ఉంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగురి విజయపాల్ రెడ్డి, పరకాల పట్టణ ఉపాధ్యక్షుడు దుంపటి నాగరాజు, బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు అడప రామన్న, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, దామెర మొగిలి, శనిగీరపు రజనీ నవీన్, నాయకులు పంచగిరి శ్రీనివాస్, హమీద్ రాజా తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా పండ్ల పంపిణీ

గుండాల, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి): అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ దినోత్సవం సందర్భంగా గుండాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మానవ హక్కుల పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించాలని ఆహ్వానిస్తూ విద్యార్థుల్లో అవగాహన





పెంపొందించే లక్ష్యంతో కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ మానవ హక్కుల కమిటీ, యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సూదగాని హరికృష్ణ గౌడ్, మానవ హక్కుల కమిటీ గుండాల మండల చైర్మన్ సోమనారాయణ, వైస్ చైర్మన్ మోహన్, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు ఆవుల సురేందర్, మానవ హక్కుల కార్యవర్గ సభ్యుడు అల్వాల్ మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. "ప్రతి విద్యార్థి తన హక్కులు, బాధ్యతలు తెలుసుకుని సమాజానికి సేవ చేయాలి

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సామాగ్రి, సిబ్బంది

### పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ పటిష్ట బందోబస్తు

తుంగతుర్తి, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనున్నది. ఇందులో భాగంగా తుంగతుర్తి మండలంలో మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల స్టేషనరీ వారికి కేటాయించిన వాహనాల్లో బుధవారం సాయంత్రం చేరాయి. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెక్టోరియల్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని చేర్చారు. 24 గ్రామపంచాయతీలలో 218 బూతులు ఏర్పాటు చేయగా ఆరు రూట్లలో ఐదు జోనల్ ఆఫీసర్లు, ఐదుగురు రూట్ ఆఫీసర్లు,260 మంది పిఓ లు, 338 మంది ఓపివో లు, పోలీస్ సిబ్బంది తో పాటు 20 బస్సులు ఆరు తుఫాన్లు కేటాయించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఓటర్లు రాజకీయ పార్టీలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని పోలీస్ అధికారులు ప్రజలను కోరారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సామాగ్రి, సిబ్బంది

### పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ పటిష్ట బందోబస్తు

తుంగతుర్తి, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. బుధవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరగనున్నది. ఇందులో భాగంగా తుంగతుర్తి మండలంలో మొదటి విడత






సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా గ్రామాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల స్టేషనరీ వారికి కేటాయించిన వాహనాల్లో బుధవారం సాయంత్రం చేరాయి. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సెక్టోరియల్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని చేర్చారు. 24 గ్రామపంచాయతీలలో 218 బూతులు ఏర్పాటు చేయగా ఆరు రూట్లలో ఐదు జోనల్ ఆఫీసర్లు, ఐదుగురు రూట్ ఆఫీసర్లు,260 మంది పిఓ లు, 338 మంది ఓపివో లు, పోలీస్ సిబ్బంది తో పాటు 20 బస్సులు ఆరు తుఫాన్లు కేటాయించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించినట్లు ఓటర్లు రాజకీయ పార్టీలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని పోలీస్ అధికారులు ప్రజలను కోరారు.

# మానవ హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

భువనగిరి,డిసెంబర్ 10(ప్రజాజ్యోతి) భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకొని, ఇతరుల




హక్కులను కూడా కాపాడడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భువనగిరి తహసిల్దార్ నెమిలి అంజిరెడ్డి కోరారు. బుధవారం స్థానిక జాగృతి డిగ్రీ అండ్ పిజీ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్ ఎండీ ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలోని ప్రతి పౌరునికి వ్యక్తిగత గౌరవం,అభివృద్ధి, స్వేచ్ఛ,మరియు భద్రత అనేవి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులని ఆయన అన్నారు. మానవ హక్కులకు భంగం కలిగితే,ప్రభుత్వ యంత్రాంగం ద్వారా కోర్టుల ద్వారా లేదా మానవ హక్కుల కమిషన్ ద్వారా రక్షణ పొందవచ్చని ఆయన అన్నారు. మన దేశంలో రాష్ట్ర స్థాయిలో,మరియు జాతీయ స్థాయిలో మానవ హక్కుల కమిషన్లు సేవలందిస్తు న్నాయని ఆయన అన్నారు.

యాదాద్రి భువనగిరి జిల్లా నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమీషన్ చైర్మన్ ఎం డి ఇంతియాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఉపకారవేతనాలు రవాణా సౌకర్యాలు,వ్యక్తిగత భద్రత మొదలగు హక్కులను పొందుటకు సంబంధిత అధికారులతో పాటు నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమీషన్ ను సంప్రదించాలని ఆయన కోరారు. బాలల హక్కుల,పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ బాలల హక్కులే మానవ హక్కులని, వాటిని పొందుటకు హక్కుల పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ సింగనబోయిన మల్లేశం మాట్లాడుతూ రాజ్యాంగం లో తెలిపిన ప్రకారం మానవులకు ప్రాథమిక హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయని ఆయన అన్నారు. బాధ్యతలు సక్రమంగా నెరవేర్చినప్పుడే హక్కులు పొందగలుగు తామని ఆయన అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయవాదులు సాయి




శ్రీనివాస్,రాజశేఖర్ లు మాట్లాడుతూ బాలికలకు, మహిళలకు,దారిద్ర్యరేఖకు దిగువ లో ఉన్న వారికి పిల్లలకు,వృద్ధులకు ఉచితంగా న్యాయ సాయం అందించి హక్కుల రక్షణకు జిల్లాన్యాయ సేవాధికార సంస్థ కృషి చేస్తుందన్నారు. అనంతరం మహాత్మా గాంధీ యునివర్సిటీ పరిధిలో ప్రతిభ కనపరిచిన జాగృతి డిగ్రీ కళాశాల విద్యార్థులకు మెమెంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ కమీషన్ జిల్లా కార్యదర్శి ఎం డి ఇస్తియాక్ అహ్మద్,జాగృతి కళాశాల,అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు పారదర్శకంగా, శాంతియుతంగా జరగాలి: జిల్లా కలెక్టర్

### మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

తుంగతుర్తి, డిసెంబర్ 10, (ప్రజా జ్యోతి) జిల్లాలో జరుగుతున్న స్థానిక సంస్థల



సర్పంచ్ ఎన్నికల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని అధికార శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం తొలి విడత ఎన్నికలకు సంబంధించి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో పోలింగ్ నిర్వహణకు అవసరమైన సామాగ్రిని ప్రిసైడింగ్ అధికారులు ఇతర సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు అందజేసి తగు సూచనలు చేశారు. నేటి ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి మధ్యాహ్నం ఒంటిగంటకు పూర్తి చేయగా రెండు గంటల నుండి కౌంటింగ్ మొదలవుతుందని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 159 గ్రామపంచాయతీలు ఉండగా 152 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నట్లు తెలిపారు. 1403 పోలింగ్ కేంద్రాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. స్టేజ్ 1కు 52 మంది రిటర్నింగ్ అధికారులు ఉండగా, స్టేజ్ 2 కు 152 మంది రిటర్నింగ్ అధికారులు నియమించినట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీకి నియమించిన ఒక ఆర్ ఓ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలను బట్టి పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు



చేయనున్నట్టు తెలిపారు. ఈరోజు పోలింగ్ సిబ్బందికి ఎన్నికల పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు హక్కును వినియోగించుకునే వాతావరణం ఏర్పడాలని అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన ఏ చిన్న అనుమానం వచ్చినా వెంటనే చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. పోలింగ్ స్టేషన్ల వద్ద తగిన పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖలకు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే విధంగా ఎన్నికలు పూర్తిగా సజావుగా జరిగేలా చర్యలు కొనసాగుతాయని అన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

### విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పెంకుటిల్లు దగ్నం

ఆలేరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి

ఇల్లు పూర్తిగా దగ్ధమైన ఘటన ఆలేరు మున్సిపాలిటీ బహద్దుర్ పేటలో గ్రామంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బహదూర్ పేట లోని సంగి నాగమణి ఇంట్లో ఆమె కుమారుడు సంఘీ శివ మంగళవారం రాత్రి ఒక్కడే నిద్రించాడు. అర్ధరాత్రి దాటిన తర్వాత సుమారు బుధవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంటికి మంటలు అంటుకున్నాయి. దీంతో ఇల్లు మొత్తం పొగలు వ్యాపించడంతో ఊపిరి ఆడక నిద్ర నుంచి మేల్కొన్న సంఘీ శివ ప్రాణభయంతో బయటికి పరుగులు తీసి అరుపులు కేకలు వేశాడు. దీంతో చుట్టుపక్కల ఉన్నవారు వెంటనే పోలీస్, ఫైర్ స్టేషన్ వారికి సమాచారం ఇచ్చారు. అనంతరం విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. ఘటనా స్థలానికి యాదగిరిగుట్ట ఫైర్ స్టేషన్ ఫైర్ మెన్ ఎండీ హమీద్ నేతృత్వంలో సిబ్బంది హుటాహుటిన చేరుకున్నారు. సకాలంలో స్పందించి ప్రమాదస్థలికి చేరుకుని మంటలను





ఆర్పి అదుపులోకి తెచ్చారు. దీంతో చుట్టుపక్కల ఇళ్లకు ఎలాంటి ప్రాణ, ఆస్థి నష్టం జరగకుండా నివారించారు. ఈ ప్రమాదంలో సంఘీ నాగమణి పిల్లల పాఠ్యపుస్తకాలు, సర్టిఫికెట్లు, ఇతర ధ్రువపత్రాలు, బట్టలు, వంట పత్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. తమకు ఉన్న ఏకైక ఆస్తి చిన్న పెంకుటిల్లు పూర్తిగా దగ్ధమవడంతో నాగమణి ఆమె పిల్లలు నిరాశ్రయులై కన్నీరు మున్నీరు గా విలపించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, ఆర్థికంగా ఆదుకోవాలని ఆలేరు మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ వట్టిపల్లి మొగిలి మల్లయ్య, బీజేపీ జిల్లా నాయకుడు జంపాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు సంగి మైసయ్య, కుండే సంపత్ లు ప్రభుత్వాన్ని కోరారు.

# అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

కోదాడ టౌన్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి): కె .ఆర్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఎన్.ఎస్.ఎస్. విభాగం



ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవ వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల చైతన్య సదస్సులో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్,తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ మానవ హక్కుల గురించి తెలుసుకొని, వాటిని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని, ఈ హక్కులకు భంగం కలిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించాలని, మానవ హక్కులు జాతి, కుల, మత, వర్ణ, వర్గ, లింగ భేదాలకు అతీతంగా రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి కల్పించబడ్డాయని ఆయన అన్నారు. మానవ హక్కుల వలన ప్రతి పౌరుడు స్వేచ్ఛగా జీవించడానికి అవకాశం ఉందన్నారు. వివక్ష లేనటువంటి ఈ హక్కులు హింస, క్రూరత్వం లేకుండా జీవించడం, భావ ప్రకటనను కలిగి ఉండడం, మన హక్కులను మనం అనుభవిస్తూ, ఇతర హక్కులకు భంగం కలిగించకుండా ప్రతి ఒక్కరు జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యార్థులు మానవ హక్కులను స్వేచ్ఛగా అనుభవిస్తూ... ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా సమాజంలోని వారికి తెలియజెప్పాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు "మానవ హక్కులు – సమాజ స్వేచ్ఛ" అనే అంశంపై వ్యాసరచన పోటీ,



అదేవిధంగా "మానవ హక్కులు" అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రారంభ ఉపన్యాసాన్ని కళాశాల లైబ్రేరియన్ గుర్రం నాగరాజు చేయగా... ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి. యాదగిరి, జి. రవి కిరణ్, ఎస్. గోపికృష్ణ, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కె .ముస్తఫా, తిరుపతయ్య, ఎస్. కె ఆరిఫ్, డి. ఎస్.రావు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కడకంచి మల్లయ్య మృతదేహానికి నివాళులు : ఐఎఫ్టియు జిల్లా నాయకులు రమేష్

ఆలేరు డిసెంబర్ 10 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందన పల్లి గ్రామానికి చెందిన కామ్రేడ్ ధర్మాలు మల్లయ్య వృద్ధాప్యంతో బుధవారం మృతిచెందగా వారి పార్థివ దేహానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు తమ్ముడి రమేష్ పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు మొత్తంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా అంతట తీవ్రంగా కరువుకోరల్లో చిక్కుకున్న సమయంలో రైతు కూలి సంఘం పేరుతో కరువు కోరల్లో నల్గొండ జిల్లా అనే ఒక బుక్ లేట్ను జిల్లా కమిటీ పేరుతో ప్రింట్ చేస్తే ఆ బుక్కు ఆలేరు స్టేట్ బ్యాంకు ముందు ఏర్పాటుచేసిన సభలో గత 15 సంవత్సరాల క్రితం మల్లయ్య తో ఆవిష్కరించింది గుర్తు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు సీత, రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు కిష్టయ్య ,అంజయ్య, మల్లయ్య ,స్వామి, రమేష్ ,సత్తయ్య, శశిరేఖ, ఉమా మాధవి స్వామి తదితరులు పాల్గొన్నారు.



### ఇటీవల మరణించిన మోజీరావు

## కుటుంబాన్ని పరామర్శించిన రూరల్ ఎమ్మెల్యే







ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) డిసెంబర్. 10 ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని సీనియర్ కాంగ్రెస్ నాయకుల కుటుంబలను రూరల్ ఎమ్మెల్యే %ణతీ%. భూపతిరెడ్డి పరామర్శించారు. గంగారం తండాలో మోజీరామ్ నాయక్ ఇటీవల మృతి చెందినందున విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను రూరల్ ఎమ్మెల్యే %ణతీ%. భూపతిరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మరణానికి గల కారణాలు తెలుసుకున్నారు. తదుపరి ఇందల్వాయి గ్రామంలో కోర్టుల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు %ప్తశీఘం% తల్లి ఇటీవల మృతి చెందినందున విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమం లో %ఙణమీ% చైర్మన్ తరచంద్ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, గ్రామ ప్రజలు తండా ప్రజలు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకున్న మహేష్ కుమార్



మోర్తాడ్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి) పేదలకు అనాథలకు నిరాశ్రయులకు అభాగ్యులకు సేవలందిస్తూ సామాజిక సేవా రంగంలో అత్యుత్తమ సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకొని ఎందరో యువకులకు ఆదర్శంగా నిలుస్తున్న కరుణ ట్రస్ట్ చైర్మన్ తుమ్మల మహేష్ కుమార్ గ్లోబల్ ఐకాన్ అవార్డు అందుకోవడం సంతోష కరమైన విషయం అని సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ హ్యూమన్ రైట్స్ దినోత్సవం వేడుకలలో భాగంగా బుధవారం హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వతి పరిషత్ కళ భవన్ లో ఏపీజే అబ్దుల్ కలాం గ్లోబల్ ఐకాన్ అవార్డును ప్రధాన చేశారు. తన సేవలను గుర్తించి గ్లోబల్ ఐకాన్ అవార్డు తో సన్మానించినందుకు చాలా సంతోషంగా ఉందని మహేష్ కుమార్ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సైదులు నేషనల్ చిఫ్ జస్టిస్ రాజు హైకోర్టు న్యాయవాది కదారి రమేష్ నోముల సంపత్ నిజామాబాద్ జిల్లా పీఆర్వో లింగం తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అంతం, అభివృద్ధే నా లక్ష్యం

### – సర్పంచ్ అభ్యర్థి బుట్టి సత్యగంగు సాయిలు





ఇందల్వాయి డిసెంబర్/ 10 (ప్రజా జ్యోతి న్యూస్) ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా బుట్టి సత్య గంగు సత్య గంగుసాయిలు 14-12-2025 నాడు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నిక ఉన్నందు. నన్ను మీతోటి సహోదరిగా ఆశీర్వదిస్తారని నా యొక్క ఆశ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గన్నారం గ్రామపంచాయతీని నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. గన్నారం గ్రామపంచాయతీ ని గన్నారంప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ, రోడ్ మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అన్నారు. ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని సత్య గంగు సత్య గంగుఆశాబావాన్ని వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా అభ్యర్థిగా గ్రామాభివృద్ధి, ప్రజలకు నిస్వార్థ సేవ అభ్యర్థిగాఅందించడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ నా వెనుక గ్రామ ప్రజలే నాకు అండగా నిలిచి నన్ను ముందుకు తీసుకెళ్తారని నన్ను ఆశీర్వదిస్తారని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

## స్తంభాలు వేశారు.. వైర్లు మరిచారు!


### విద్యుత్ శాఖ నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆవేదన





బాన్సువాడ ఆర్.సి., డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి)బీర్కూరు మండలంలోని సాంబాపూర్ గ్రామంలో ప్రభుత్వ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించినా, వాటికి విద్యుత్ సరఫరా కల్పించడం మాత్రం అధికారులు మరిచిపోయారు. సంవత్సరాల క్రితమే స్తంభాలు ఏర్పాటు చేసినప్పటికీ, ఇప్పటికీ కరెంట్ తీగలు లాగకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకప్పుడు బైరాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో అప్లెట్ విలేజ్‌గా ఉన్న సాంబాపూర్ తాండాలో అభివృద్ధి పేరుతో పెద్దగా మార్పులు జరగలేదని గ్రామస్తులు వాపోతున్నారు. నీటి సమస్య, డ్రైనేజీ లోపాలు, రోడ్ల నిర్లక్ష్యం, విద్యుత్ సమస్యలుఇలా ఎన్నో సమస్యలతో గ్రామం ఇప్పటికీ పోరాడుతూనే ఉందన్నారు.గ్రామంలో చెట్లు, పొదలు పెరిగిపోవడంతో చీకటిలో పాముల సంచారం ఎక్కువై ప్రమాదాలకు అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. "స్తంభాలు ఉండి కరెంట్ తీగలే లేని ఈ పరిస్థితి విద్యుత్ శాఖ నిర్లక్ష్యమా? లేక గత ప్రజాప్రతినిధులు చెప్పకపోవడంతో పనులు ఆగిపోయాయా?" అంటూ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.సాంబాపూర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో నివసిస్తున్నవారు విద్యుత్ లేక ఇబ్బందులు పడక తప్పడం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కరెంట్ తీగలు లాగి విద్యుత్ సరఫరా అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నారుమడికి నీళ్లు పట్టేందుకు వెళ్లి రైతు మృతి



నాగిరెడ్డి పేట్,డిసెంబర్10(ప్రజాజ్యోతి): నారుమడికి నీళ్లు పట్టేందుకు వెళ్లి విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని లింగంపల్లి కలాన్ గ్రామంలో చోటుచేసుకుంది.స్టేషన్ హౌస్ ఆఫీసర్ మనోహర్ రావు తెలిపిన వివరాల ప్రకారం లింగంపల్లి కలాన్ గ్రామానికి చెందిన అల్లాపురం లింగయ్య(59) తన వ్యవసాయ భూమిలో వరి నారుమడికి నీరు పారించేందుకు వెళ్లగా,పందుల రక్షణకై నారుమడి చుట్టూ ఏర్పాటుచేసుకున్న జిఐ వైర్ కు ప్రమాదవశాత్తు కరంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు.స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు.మృతుడికి భార్య,కుమారుడు ఉన్నారు. భార్య లస్మవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థిగా లోకని గంగమని గంగారం





ఇందల్వాయి డిసెంబర్/ 10 (ప్రజా జ్యోతి న్యూస్) ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలో లోకని గంగమని గంగారాం ఇంటింటి ప్రచారంలో గ్రామపంచాయతీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ అభ్యర్థిగా లోకల్ గంగమని గంగారం 14-12-2025 నాడు స్థానిక గ్రామపంచాయతీ ఎన్నిక ఉన్నందు. నన్ను మీతోటి సహోదరిగా ఆశీర్వదిస్తారని నా యొక్క ఆశ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఇందల్వాయి గ్రామపంచాయతీని నిజమైన అభివృద్ధి కోసం ప్రజలు తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. తన విజయం వ్యక్తిగత గెలుపు కాదని,అభివృద్ధికి ప్రజల ఆశయాలకు ప్రతీకగా భావిస్తానని తెలిపారు. ఇందల్వాయి గ్రామపంచాయతీ ని ప్రధానంగా పరిష్కారం కావాల్సిన సమస్యలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతానని చెప్పారు. అన్ని కాలనీలలో మౌలిక సౌకర్యాల కల్పన, పరిసరాల శుభ్రత,కాలువల విస్తరణ, రోడ్ మరమ్మతులు, ముంపు నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటానని అన్నారు. ప్రజలే తన బలం అని నమ్ముతున్నానని, వారి నమ్మకమే విజయం దిశగా నడిపిస్తుందని గంగమణి ఆశాబావాన్ని వ్యక్తపరిచారు. ఎవరి ఒత్తిడులూ, ఎలాంటి రాజకీయ స్వార్థాలూ లేకుండా ఇండిపెండెంట్ అభ్యర్థిగా గ్రామాభివృద్ధి, ప్రజలకు నిస్వార్థ సేవ అందించడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఈ నా వెనుక గ్రామ ప్రజలే నాకు అండగా నిలిచి నన్ను ముందుకు తీసుకెళ్తారని నన్ను ఆశీర్వదిస్తారని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను

# పుట్టిన ఆడబిడ్డకు ఆర్థిక చేయూత

### – సాధారణ ఎన్నికలను తలపిస్తున్న ప్రచారం

మోర్తాడ్ డిసెంబర్ 10(ప్రజా జ్యోతి) సాధారణ ఎన్నికలలో పార్టీ లు హామీ ల మేనిఫెస్టో లను విడుదల చేసినట్లు ప్రస్తుత గ్రామ పంచాయతీ ఎన్నికలలో హామీ లు జోరందుకున్నాయి. తమ పార్టీ అధికారంలోకి వస్తే అవి చేస్తామని ఇవి చేస్తామని వరాలు ప్రకటించినట్లే ప్రస్తుత పంచాయతీ ఎన్నికల లోను అభ్యర్థులు అనేక రకాల హామీలు ఇస్తున్నారు. తమను గెలిపిస్తే ఎవరింట్లో ఆడపిల్ల పుట్టినా వారికి ఆర్థిక చేయూతను అందిస్తామని, గెలిపిస్తే రోడ్లు వేయిస్తామంటూ హామీలను గుప్పిస్తున్నారు సర్పంచ్ అభ్యర్థులు. ఎన్నికల ప్రచారం జోరు అందుకోవడంతో డివిజన్ పరిధిలోని చాలా గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు మానిఫెస్టో లను విడుదల చేసారు. ఒక్కో మానిఫెస్టో లో ఒక్కో రకమైన వాగ్దానాలు కనిపిస్తున్నాయి. ఆడపిల్ల జన్మిస్తే పదివేల రూపాయల ఇస్తానని ఒక్క అభ్యర్థి హామీ ఇస్తే మరో గ్రామంలో ఐదు వేల రూపాయలు ప్రకటించారు. ఒక గ్రామంలో అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు చెల్లిస్తానంటూ హామీ ఇవ్వగా, ఇందిరమ్మ ఇళ్లకు రుణాలు ఇప్పిస్తామంటూ మరో హామీ. గ్రామాల్లో అన్ని వీదులకు సీసీ రోడ్ ల నిర్మాణాలు వీధి కో ప్రత్యేక చెత్త కుండీ ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించేలా ఏర్పాట్లు, నిధుల సమీకరణ జరిపి కళ్యాణమండపం నిర్మాణం, చేస్తాని ఒక హామీ అయితే గ్రామంలో ఆరు మాసాలకోమారు హెల్త్ క్యాంపు పెట్టి ఉచిత వైద్యం అందిస్తామని మరొక హామీ. నిరుద్యోగ యువత కు ఉపాధి అవకాశాలు అందించే వీలుగా అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు అర్హులైన అందరికి పెన్షన్ లు వచ్చే విదంగా ప్రయత్నం, ఇలా హామీలతో మేనిఫెస్టో లను విడుదల చేసారు. ముఖ్యంగా యువ ఓటర్లను మచ్చిక చేసుకునే విదంగా అభ్యర్థులు హామీలు ఇస్తున్నారు. క్రీడా ప్రాంగణాలు, సామాగ్రి అందిస్తామంటూ ప్రకటిస్తున్నారు. గ్రామాల్లో గ్రంథాలయం ఏర్పాటు, కూడ హామీలలో చోటు సంపాదించుకుంది. మంచినీళ్లు అందివ్వడం కూడ మానిఫెస్టో లో ప్రధాన స్థానం సంపాదించుకుంది. ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా నీటిని అందిస్తున్నప్పటికిని మెజారిటీ ప్రజలు ఫిల్టర్ నీళ్లను కొనుకుంటున్నారు. దీంతో ప్రతీ ఇంటికి మంచినీటిని అందిస్తామని ప్రకటిస్తున్నారు. కుల సంఘాలతో చర్చలు జరుపుతూ వారికి తాయిలాలు గుప్పిస్తున్నారు. అన్ని గ్రామాల్లోను పోటీ రసవత్తరంగా ఉండటంతో ఎవరికీ వారు తమదైనా రీతిలో హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. విందులతో జోరుగా సాగుతున్నట్లు మద్యం దుకాణాల వద్ద రద్దీ కనిపిస్తుంది. ఖర్చుల విషయంలో మటుకు ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ఎన్నికల లెక్కలు కఠినంగా ఉండటంతో బయటకు కనబడనీయకుండా ఖర్చులు చేస్తున్నట్లు స్పష్టమవుతుంది. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అధికారం చేపట్టిన వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇస్తున్నారు. భర్త పోటీలో వుంటే వారి సతీమణి మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. భార్య పోటీలో వుంటే వతలు వారి తరపుల ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థులకు ప్రచారంకై మైకులు అనుమతి తీసుకొని ఆటోలతో ప్రత్యేక పాటలు తయారు చేయించుకుని అన్ని వీదులలో ప్రచారం చేస్తున్నారు. మొత్తానికి గ్రామాలలో జరుగుతున్న ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తున్నాయి.

### బోధన్ రెవెన్యూ డివిజన్లో

## పంచాయతి ఎన్నికల నేపథ్యంలో భారీ బందోబస్త ఏర్పాట్లు

### – పోలీస్ కమీషనర్ వెల్లడి










నిజామాబాద్ రూరల్ డిసెంబర్, 10 (ప్రజా జ్యోతి) బోధన్ రెవెన్యూ డివిజన్లో 11 వ తేదీన గ్రామ పంచాయతి ఎన్నికల సందర్భంగా ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని విధాలుగా పకడ్బందీగా భారీ బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రజలందరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని చట్టాన్ని అతిక్రమించేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, ముఖ్యంగా గొడవలు సృష్టించే వ్యక్తులపై తమ దృష్టి ఉన్నదని. ప్రజలు పోలీసు శాఖ పట్ల ఎంతో స్నేహ భావంతో నమ్మకంతో ఉంటూ, ఎవ్వరికైనా శాంతిభద్రతలకు సమస్య ఏర్పడితే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100 కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. ఎన్నికల సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైనా నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవ్వరయిన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు ఎల్లప్పుడు పోలీస్ వారికి సహకరించగలరని తెలియజేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలోఎన్నికల సందర్భంగా భారీ బందోబస్తు1384 మంది సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.అదనపు డీ.సీ.పీలు : 02 ,ఏ.సి.పీలు : 05,సర్కిల్ ఇన్స్పెక్టర్స్ లు/రిజర్వ్ ఇన్స్పెక్టర్లు : 17,సబ్ ఇన్స్పెక్టర్స్/ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు : 71,ఏ.ఎస్.ఐలు / ఏ.ఆర్.ఎస్.ఐ లు : 74,హెడ్ కానిస్టేబుళ్ళు : 192,కానిస్టేబుళ్ళు / మహిళా, కానిస్టేబుళ్లు :789 హోంగార్డులు / మహిళా హోంగార్డులు: 233






- రసవత్తరంగా సర్పంచ్ అభ్యర్థుల ప్రచారం
- బతకడానికి కాదు బతుకులు మార్చడానికి రాజకీయాల్లోకి రావాలి
- గెలుపు సహజం గ్రామాభివృద్ధి శాశ్వతం
- మద్యానికి, డబ్బుకు బలైగిరాకి
- స్థాయిని మించి ఖర్చు పెడుతున్న అభ్యర్థులు
- అప్పుల పాలైన గెలుపే ముఖ్యం అంటున్న నేతలు

## అసెంబ్లీ ఎన్నికలను తలపిస్తున్న పంచాయతీ ఎన్నికలు

భిక్కనూరు డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) భిక్కనూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. బరిలో ఉన్న అభ్యర్థులు ఎవరికి తోచిన రీతిలో వారు ఓటర్లను ఆకర్షించే పనిలో మద్యం, డబ్బు ఎరగా వేసి ఓటర్లను తమ వైపు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు. ఓటర్లు గమనించాల్సిన సమయం ఇది. సర్పంచ్ నెలసరి జీతం కేవలం 6500/-మాత్రమే అయినప్పటికీ లక్షల్లో ఖర్చు చేస్తున్నారు అంటే మన ఓటు ఎంత అమూల్యమైనదో గుర్తించాలి. ఈరోజు వారు ఒక్కో ఓటర్ మీద పెట్టుబడి పెట్టుబడి రేపటి మన భవితను వాళ్ల చేతుల్లో తాకట్టు పెట్టినట్టే అని గుర్తుంచుకోండి. యువత అప్రమత్తమై గ్రామ లోని వృద్ధులకు మధ్య వయస్కులకు ఓట్లను గురించి, తద్వారా మనకు జరగబోయే అభివృద్ధిని గురించి వారికి సూచనలను ఇస్తూ విద్యావంతులను అలాగే ప్రజా మన్ననలను కలిగిన వ్యక్తిని సర్పంచిగా ఎన్నుకొని గ్రామ అభివృద్ధికి తమ వంతువంతు సహకారం అందించేలా నడుం బిగించాల్సిన సమయం ఇది. అవినీతిని ఎండగట్టే సమయం ఆసన్నమైంది. ఓటర్లు ప్రలోభాలకు గురి కాకుండా సామాజిక స్పృహతో వ్యవహరించి మంచి నాయకున్ని ఎన్నుకొని గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాల్సిన తరుణం. సర్పంచి పీఠం ఎవరిని వరిస్తుందో వేచి చూడాలి. ఓడితే అనుభవం గెలిస్తే అవకాశం ఏది జరిగిన అభ్యర్థులు ధైర్యంతో సమాజ సేవలో సాగిపోతూ, ప్రజా క్షేత్రంలో సైనికులుగా సేవలందించాలి.

# రిపోర్టర్ పుండరీకం తల్లి పార్థివ దేహానికి ప్రముఖుల నివాళులు



నారాయణఖేడ్, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన ప్రభా రిపోర్టర్ పుండరీకం తల్లి పరమపదించారు. ఆమె పార్థివ దేహానికి రాజకీయ ప్రముఖులు, స్థానిక నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం దారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మాల్ షెట్టి, కల్లు గీత రాష్ట్ర కమిటీ సభ్యులు అంజగౌడ్, రవీందర్ నాకక్, చంద్రకాంత్, పత్రికేయులు ఖైసార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# నశాముక్త భారత్ ప్రతి ఒక్కరి కర్తవ్యం

ఇన్చార్జి హెచ్ఎం రాజశేఖర్



నారాయణఖేడ్ డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) నేటి యువతరం చెడు అలవాట్లకు బానిసలై తమ జీవితాలను కుటుంబాలను సర్వనాశనం చేస్తున్నారని అందుకు కారణమైన మాదకద్రగాల నుండి విముక్తి పొందడానికే నాసాముక్త భారత్ కార్యక్రమాన్ని చేపట్టిందని జడ్పిహెచ్ఎస్ నారాయణఖేడ్ ఇన్చార్జి హెచ్ఎం రాజశేఖర్ అన్నారు ..ఈ రోజు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విద్య శాఖ, మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ నారాయణ ఖేడ్ పాఠశాలలో బాలల హక్కులు,చట్టలపైన, పిల్లల రక్షణ మరియు భద్రత అంశాల(బాల్య వివాహాలు, బాలల పైన లైంగిక వేదింపులు, బాలికల అక్రమ రవాణా, బాలకర్మిక నిర్మలన, ఫైర్ సేఫ్టీ, విపత్తుల నుండి జాగ్రత్త సైబర్ క్రైమ్, సైబర్ బిల్లింగ్, పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు ఎన్ . విట్టల్, జె. ప్రకాష్, మరియు నాశముక్తు భారత్ అభియాన్ కోఆర్డినేటర్ ఉమేరా,ఎన్ హెచ్ ఈ డబ్ల్యూ నర్సింలు,హేడ్ కానిస్టేబుల్ రవీందర్ పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు రాజయ్య, చంద్ర శేఖర్ ఆచార్య,హమీద్ , విద్యార్థులు పాల్గొన్నారు

# ఇంటింటా' పాత పాలనకు.. కొత్త పిలుపు.!

- అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి - సురభి వినోద శివకుమార్ గౌడ్



నర్సాపూర్ (ప్రజాజ్యోతి) రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నర్సాపూర్ మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సురభి వినోద శివకుమార్ గౌడ్ బరిలో నిలిచారు. ఈమె గతంలో తాజా మాజీ ఉపసర్పంచిగా గ్రామానికి సేవలందించారు. ప్రస్తుతం అధికార పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారాన్ని ప్రారంభించి, గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి పనుల గురించి వివరించారు. ప్రచారంలో భాగంగా ఓటర్లను కలుస్తూ గతంలో ఉప సర్పంచ్ హోదాలో తాను చేసిన అభివృద్ధి పనులను ప్రజలు దృష్టిలో పెట్టుకొని 'బ్యాట్' గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# నమ్మకాన్ని వమ్ము చేయను

- ఎమ్మెల్యే సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా - ఏకగ్రీవంగా ఎన్నికైన ఉప సర్పంచ్ కలాలి రాజగౌడ్





కొల్చారం (ప్రజాజ్యోతి) డిసెంబర్ 05 : నాపై నమ్మకం ఉంచి ఎటి గడ్డ మందాపూర్ గ్రామ ఉప సర్పంచ్ గా ఏకగ్రీవం చేసినందుకు కలాలి రాజగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు సునీతా లక్ష్మా రెడ్డి సహకారంతో సర్పంచ్ పేరొళ్ల విమలమ్మ ఆధ్వర్యంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. గ్రామ పెద్దల సహకారం తో అభివృద్ధి పథంలో ముందు ఉంచుతానని పేర్కొన్నారు. ఎన్నికల అధికారులు ఉదయం ఉప సర్పంచ్ ఎన్నిక కోసం రాజగౌడ్ ఒకే నామినేషన్ రాగా పంచాయతీ పరిధిలో 8 మంది వార్డు సభ్యులు ఉండగా ఉప సర్పంచ్ గా రాజగౌడ్ ను వార్డు సభ్యుడు దండు పాపయ్య ప్రతి పాదించగా మరో వార్డు సభ్యుడు బీరయ్య బలపరచగా వార్డు సభ్యులు అందరితో పాటు సర్పంచ్ చేతులెత్తగా ఎన్నికల అధికారులు రాజగౌడ్ ను ఉప సర్పంచ్ గా ప్రకటించారు.నాయకులు పి విష్ణువర్ధన్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, అంజగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ "సర్పంచ్ కుర్చీ"



- ఓటర్ల మదిలో చోటెలా
- ప్రచారాలతో పల్లెల్లో పండగ వాతావరణం

చిన్నకోడూరు,డిసెంబర్10,(ప్రజా జ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల వేళ ఓటర్ల మదిలో చోటు సంపాదించుకోవడానికి అభ్యర్థులు ఎన్నో రకాల ప్లాన్లు వేస్తున్నారు.వాటిలో ముఖ్యమైనది విందుల రాజకీయం. అసలే పంచాయతీ ఎన్నికలు అందులో ఎలాగైనా గెలవాలనే ఆశయం తో ఓటు పొందేందుకు ఒక్కొక్క ఊర్లో ఒక్కో రకంగా సన్నాహాలు జరుపుతున్నారు. గల్లీ గల్లీకి విందు-ఓటు రాజకీయం జరుపుతుండటం ఇప్పుడు మామూలు విషయంగా మారిపోయింది. అభ్యర్థుల విందు ఏర్పాట్లు, మద్దతుదారుల సంప్రదింపులు రాత్రి సమయాలలో గెలుపు పై జరిగే వ్యూహ చర్చలతో గ్రామాలలో మొత్తం పండుగలా వాతావరణంలా కనబడుతున్నాయి. ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ ప్రచార ఊపు మరింత పెరిగింది. మహిళా,యువత ను తమ వైపు ఎలా తిప్పుకోవాలి కుల సంఘాల వారిగా ఓట్లను ఎలా పొందాలనే ఆలోచనతో అభ్యర్థులు తలమునకలవుతున్నారు.ఓటర్లను ప్రభావితం చేసేందుకు కొందరు నేతలు మందు, డబ్బుల పంపిణీ మార్గాన్ని ఆశ్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎవరి దారిలో వాళ్ళు ఎవరి మాటలో వాళ్ళు అభ్యర్థులు ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజల మన్ననలు గెలుచుకోవడానికి పరితపిస్తున్నారు. డబ్బు పంపకాల నుండి విందు భోజనాల దాకా, ఆప్యాయత పలకరింపుల నుండి వాగ్దానాల వరకూ ఎన్నో రంగులాటలు సాగుతున్నాయి. పగలు తమతమ గుర్తులను ప్రజలకు చూపిస్తూ అభివృద్ధి కోసం తమకే ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తుండగా సోషల్ మీడియాలో అభ్యర్థుల గుర్తులు ఫోటోలతో ఎవరికి వారు, తమకు నచ్చిన అభ్యర్థిని గెలిపించాలని పాటలతో వీడియోలతో ప్రచారం చేస్తున్నారు.అదేవిధంగా రాత్రి సమయంలో ఎక్కడిక్కడ సైలెంట్ గా గ్రూపులు సెట్ చేసి లిక్కర్ సరఫరా చేస్తూ సర్పంచ్ పీఠాన్ని ఎక్కేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నారు. గ్రామ ప్రజలు మాత్రం ఎవరు నిజంగా మన కోసం మన గ్రామం కోసం పనిచేస్తారు ఎవరి మాట నమ్మాలి అనుకుంటూ ఎవరికి వారు ఆలోచనలో నిమగ్నమై ఉన్నారు.ఎన్నికలవేళ డబ్బు, మందు ప్రవాహం ఉండకుండా పోలీసులు ఎక్కడికక్కడ గస్తీ నిర్వహించి ఎన్నికలు సజావుగా జరిగేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని విద్యావంతులు కోరుకుంటున్నారు.

# అభివృద్ధి సంక్షేమానికే పట్టం కట్టండి

- అధికారంలో ఉన్న పార్టీకి ఓటేస్తేనే గ్రామాల అభివృద్ధి - బిఆర్ఎస్, బీజేపీలకు ఓటేసి పల్లెలు ఆగం చేయొద్దు
- పైసల కట్టలు, మద్యం బాటిళ్లతో వస్తారు
- పల్లెలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులని గెలిపించాలి
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు









మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 10: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు.అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని అయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మెదక్ మండలం మాచవరం, ర్యాల మడుగుగు,పేరూరు, రాజ్ పల్లి, మక్త భూపతి పూర్,పాతూర్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారంలో ఉన్న పార్టీకి ఓటేసి గెలిపిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు.బిఆర్ఎస్, బీజేపీ లు బలపరిచిన అభ్యర్థులకు ఓటేసి ఓటు వృధా చేసుకోవద్దు అని అన్నారు.డబ్బు, మద్యానికి ఆశపడి పల్లెలు ఆగం చేసుకోవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి ఓటు వేయాలని గ్రామ అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని తెలిపారు. స గ్రామం అభివృద్ధి చెందాలన్నా, గ్రామ సమస్యలు పరిష్కారం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఇంకా మూడేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని, ఎమ్మెల్యే గా నేను ఉంటానని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ఇతర పార్టీ అభ్యర్థులు గెలిస్తే, ప్రభుత్వం దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరకు రాలేదని, గ్రామంలో ఏ రకమైన అభివృద్ధి పనులు చేసేందుకు అవకాశం ఉండదన్నారు.కావున గ్రామ ప్రజలు గ్రామ అభివృద్ధిని పార్టీల అభ్యర్థులు ఇచ్చే మద్యం, డబ్బులకు ఆశ పడి, వాళ్ళు చెప్పే మాయ మాటలు నమ్మి వారికీ ఓటు వేస్తే గ్రామంలో జరగాల్సిన అభివృద్ధి ఆగిపోతుందని దృష్టిలో పెట్టుకొని ఓటు వేయాలని కోరారు. ఇతర గార తెలిపారు. ఈ ఎన్నికలు గ్రామ అభివృద్ధికి సంబందించిన ఎన్నికలని మన గ్రామ అభివృద్ధి మన చేతుల్లోనే ఉందని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.తెలంగాణ ను సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే ఎక్కడా లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు రూ 21వేల కోట్ల రుణ మాఫీ చేయడం, 9రోజుల్లో 9వేల కోట్లు రైతులకు పెట్టుబడి సాయం అందించడం ఒక చరిత్ర అని కొనియాడారు. సన్నాలకు రూ 500 బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తూ రైతులకు అండగా ప్రభుత్వం నిలబడుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణి, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు వంటి ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు రావాలన్నా, సిసి రోడ్లు నిర్మాణం కావాలన్నా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, నాగరాజు, ఆంజనేయులు, తిరుపతి రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ ఆయా గ్రామాల సర్పంచ్, వార్డు అభ్యర్థులు, మండల నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో సాల్వేరు రవికుమార్ ముందంజ

- అడుగడుగునా నిరాజనం - సాల్వేరుకు పెద్ద ఎత్తున ప్రజల మద్దతు
- గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా - రామక్కపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి సాల్వేరి రవికుమార్







దుబ్బాక ప్రతినిధి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) రామక్కపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన సాల్వేరి రవికుమార్ కు పెద్ద ఎత్తున ప్రజలు నిరాజనం పడుతున్నారు. అంతే కాకుండా ప్రచారంలో పెద్ద ఎత్తున దూసుకుపోతుండడం గెలుపు ఖాయం అని గ్రామస్తులు అంటున్నారు. ప్రజలకు సేవ చేసుకునేందుకు ఎన్నికల్లో పోటీ చేయడం జరుగుతుందని ప్రజలు అవకాశం ఇస్తే ఐదేళ్లపాటు రుణపడి ఉండి సేవ చేస్తానని రామక్కపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి సాల్వేరి రవికుమార్ అన్నారు. బుధవారం రోజున గ్రామస్తులతో కలిసి ఇంటింటా ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యంగా ముందుకు రావడం జరిగిందని, గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఒక్కసారి అవకాశాన్ని ఇస్తే ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేస్తానని వారన్నారు. ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో మీ ముందుకు రావడం జరిగిందని మీ ఆశీర్వాదంతో నాకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. గ్రామంలో డ్రైనేజ్ సమస్య, వీధిలైట్లు, సిసి రోడ్లు, మంచినీటి కొరత, అనేక సమస్యలు నెలకొన్నాయని ఒకసారి అవకాశం ఇస్తే సమస్యల్ని త్వరగా పరిష్కరించి దుబ్బాక మండలంలోనే రామక్కపేట గ్రామన్నీ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానాని అన్నారు. అంతేకాకుండా యువకులు చదువుకునేందుకు గ్రంథాలయం ఏర్పాటు చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధి యువతతోనే సాధ్యమైతుందని అలాంటి నన్ను మీరందరూ ఆదరించి బ్యాటు గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు. అంతేకాకుండా రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా రైతు కల్లాలను కూడా ఏర్పాటు చేస్తానన్నారు. మీరు వేసే ఓటు ఎంతో అమూల్యమైందని మీ ఓటును అమ్ముకోకుండా గ్రామన్నీ అభివృద్ధి చేసే నాయకునికి ఆలోచించి ఓటు వేయాలని ఆయన కోరారు. రామక్కపేట గ్రామ ప్రజలంతా ఆలోచించి యువ నాయకుడు అయిన నన్ను మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

# ఉద్యోగం వదిలి ఊరి సేవకై

- మెట్టుపల్లి ప్రచారంలో కత్తెర జోష్
- ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా - సర్పంచ్ అభ్యర్థి ధర్మాజీపేట తిరుపతి రెడ్డి





చిన్నకోడూరు,డిసెంబర్10,(ప్రజా జ్యోతి):- తాను చదివింది ఉన్నత విద్య.చదువుకు తగ్గ ఉద్యోగం అయినా తన ఊరంటే మక్కువ ఎక్కువ.పుట్టిన ఊరును అన్నింటా అభివృద్ధి చేయాలని, తన గ్రామ ప్రజలకు సేవ చేయాలనే తపనతో మెట్టుపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ధర్మాజీపేట తిరుపతి రెడ్డి కత్తెర గుర్తుతో ప్రచారంలో తనదైన మార్క్ చూపిస్తున్నారు. లక్షల్లో జీతం వచ్చే మంచి ఉద్యోగాన్ని పక్కన పెట్టి స్వగ్రామ అభివృద్ధికే ప్రాధాన్యం ఇచ్చారు.గ్రామంలో నెలకొన్న సమస్యలను అర్థం చేసుకుని పరిష్కార మార్గాలు సూచించగలిగే వ్యక్తి తప్పనిసరిగా విద్యావంతుడై ఉండాలన్న గ్రామస్తుల అభిప్రాయం మేరకు తిరుపతి రెడ్డి ప్రత్యక్షంగా బరిలోకి దిగారు.గ్రామంలోని వివిధ వాడల్లో తిరుపతి రెడ్డి బృందం తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ఆసమస్యల పరిష్కారం కోసం తాను ప్రతిపాదిస్తున్న ప్రణాళికలను ప్రజలకు తెలియజేస్తున్నారు.యువత నుండిపెద్దల వరకు ఆయన ప్రచారానికి మంచి స్పందన లభిస్తుందని చెప్పొచ్చు.ప్రజాసేవ పట్ల అంకితభావంతో తిరుపతి రెడ్డి ముందుకు వచ్చారన్న అభిప్రాయం గ్రామస్తుల్లో వ్యక్తమవుతోంది. గ్రామ అభివృద్ధి, పారదర్శకత, నీటి సమస్యలు, సానిటేషన్ వంటి మొదలగు అంశాలపై ప్రజలతో చర్చిస్తూ ఆయన తన ప్రచారాన్ని మరింత బలపర్చుతున్నారు. తనను ఆదరించి ఆశీర్వదిస్తే తమ గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతానని ఎవరికి ఏ కష్టం వచ్చినా ఎప్పటి కప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానంటున్నారు తిరుపతి రెడ్డి. ఊరి సమస్యలకు శాశ్వత పరిష్కార ప్రతిపాదనలు సిద్ధం చేసుకుని ప్రత్యక్షంగా గ్రామ ప్రజలతో చర్చిస్తున్నారు.

**ఎన్నికల వాతావరణంలో ప్రత్యక్ష ఆకర్షణ**

సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ప్రచార వాతావరణం వేడెక్కుతున్న వేళ, తిరుపతి రెడ్డి చేపట్టిన ప్రచారం గ్రామంలో చర్చనీయాంశమవుతోంది. ప్రజలతో నేరుగా సంభాషిస్తూ ముందుకుసాగుతున్న ఆయన పర్యటనలు గ్రామంలో ప్రత్యేక దృష్టిని ఆకర్షిస్తుండగా మెట్టుపల్లి, సలంద్రి గ్రామాల ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ధర్మాజీపేట తిరుపతి రెడ్డి కోరారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు



కొండపాక డిసెంబరు 10 (ప్రజాజోతి):-కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి శివారులో రాజీవ్ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్ళింది. దాంతో ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది చేరుకొని ప్రథమ చికిత్స చేసి గజ్వేల్ ఆస్పత్రికి తరలించారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి గ్రామాన్ని సర్వముఖ అభివృద్ధి చేసుకుందాం

సర్పంచ్ అభ్యర్థి టి లక్ష్మి



నారాయణఖేడ్ డిసెంబర్ 10 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ మండలం లోని అబ్బేంద గ్రామానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ అనే నన్ను గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ అభ్యర్థిగ టి లక్ష్మి అను నాకు మీ అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుపై వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అబ్బేంద గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన ఉండి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే తనకు ముందున్న లక్ష్యం అన్నారు.

# పరిగి మండలంలో సర్పంచ్ పదవికి 89 మంది పోటీ - తుది జాబితా విడుదల

**పరిగి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** తుది దశ స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల కోసం పరిగి మండలంలో తుది అభ్యర్థుల జాబితా మంగళవారం విడుదలైంది. డిసెంబర్ 3, 6 అలాగే 9 తేదీల్లో నిర్వహించిన ప్రక్రియ అనంతరం తుది జాబితా ఆధారంగా మండలం మొత్తం ఎన్నికల పరిస్థితి స్పష్టమైంది. మొత్తం 32 గ్రామ పంచాయతీలు ఎన్నికల కోసం నోటిఫై చేయబడగా, ఇందులో ఏకగ్రీవంగా ఎన్నికైనవి 2, నామినేషన్లు దాఖలు కాని లేదా చెల్లుబాటు కాలేని పంచాయతీలు 0 గా నివేదించబడ్డాయి. దీంతో పోలింగ్‌కు వెళ్లే పంచాయతీలు 30గా ఖరారయ్యాయి.

**పోటీ చేస్తున్న మొత్తం అభ్యర్థుల సంఖ్య 89 :** సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న అభ్యర్థుల మొత్తం సంఖ్య 89గా నమోదైంది. ఇందులో ఏకగ్రీవంగా గెలిచిన అభ్యర్థులు కూడా చేరారు. తుది జాబితా ప్రకారం అన్ని గ్రామాలలో ఎన్నికల హడావిడి నెలకొంది.

**- వార్డు సభ్యుల తుది జాబితా – 569 మంది అభ్యర్థులు పోటీలో పరిగి మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైనవి సర్పంచ్ స్థానాలు 2**

పరిగి మండలంలో వార్డు సభ్యుల తుది జాబితా విడుదల – 569 మంది అభ్యర్థులు పోటీలో మండలంలో మొత్తం 268 వార్డులకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయబడింది.

వార్డుల వారీగా ఎన్నికల నివేదిక : నామినేషన్లు దాఖలు కాని వార్డులు : 0, ఏగ్రీవంగా ఎన్నికైన వార్డులు : 48, పోల్‌కు వెళ్లే వార్డులు : 220, మొత్తం పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య : 569 ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులతో సహా మొత్తం అభ్యర్థుల సంఖ్య 569గా తుది జాబితాలో నమోదైంది. నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలు పూర్తయ్యాక 3 డిసెంబర్ నుండి 6, 9 డిసెంబర్ 2025 తేదీల్లో అందిన సమాచారం ఆధారంగా ఈ సారాంశాన్ని రూపొందించినట్లు అధికారులు తెలిపారు. 48 వార్డుల్లో అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో అక్కడ పోలింగ్ జరగదు. మిగతా 220 వార్డుల్లో పోలింగ్ కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో అభ్యర్థుల ప్రచారం మరింత వేగం అందుకుంది. పరిగి మండలంలో ఈసారి పోటీ కఠినంగా ఉండే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఈ తుది జాబితాపై హరిప్రియ, అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, (ప్రొఫార్మా–%జ% (ఏ)ను విడుదల చేశారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తయ్యాయని, పోలింగ్‌కు వెళ్లే 30 గ్రామ పంచాయతీల్లో నిష్పక్షపాతంగా ఓటింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పరిగి నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో 20 ఏకగ్రీవ సర్పంచ్ ఎన్నికలు




**పరిగి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** పరిగి నియోజకవర్గ చరిత్రలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 20 మంది సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని ఎమ్మెల్యే డా.టి. రామ్మోహన్ రెడ్డి నివాసంలో బుధవారం జరిగిన పత్రికా సమావేశంలో ఈ వివరాలను వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, అందుకే గ్రామాలు ఏకగ్రీవాలతో కాంగ్రెస్‌ను అభినందిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

**మండలాల వారీగా ఏకగ్రీవాలు :** పూడూరు - 01, దోమ - 05, పరిగి - 02, చౌడపూర్ - 06, కుల్కచర్ల - 03, గండీడ్ - 02, మహమ్మదాబాద్ -01 అదేవిధంగా ఎన్నికలు జరుగుతున్న ఇతర గ్రామాల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులే ముందంజలో ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500కి గ్యాస్ సిలిండర్, రుణమాఫీ, రైతు భరోసా, పేదలకు సన్న బియ్యం వంటి పథకాలు ప్రజా ప్రభుత్వం నమ్మకాన్ని పెంచాయన్నారు. రైతులకు క్వింటాల్‌కు రూ.500 వరి బోనస్, సమయానుకూలంగా పంట కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, అలాగే హ్యామ్ పథకం ద్వారా గ్రామీణ రోడ్ల అభివృద్ధికి భారీ నిధుల విడుదల జరిగినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ సహకారంతో కొనసాగాలంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధాంత పార్థసారథి పంతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుషురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయుబ్, మండల అధ్యక్షులు అశోక్, నాయకులు మరియు ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు పాల్గొన్నారు.



# ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

**- సామాగ్రి తరంచే ముందు చెక్ లిస్ట్ చూడాల్సిన బాధ్యత మీదే**
**- 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తాం**
**- సెంటర్ల వద్ద భారీ పోలీసు బందోబస్తు**
**- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్**




**తాండూరు డిసెంబర్ 10 ప్రజాజ్యోతి :** నేడు జరిగే మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు సజీవుగా నిర్వహించడం కోసం పోలీస్ యంత్రాంగం తగు జాగ్రత్తలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్ మీడియా ముందు వెల్లడించారు. పోలింగ్ స్టేషన్ లో విధులు నిర్వహించే ప్రతి అధికారి ఎన్నికల నియమాలను జాగ్రత్తగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. బుధవారం పెద్దేముల్, తాండూరు, బొంరాస్ రెడ్డి మండలల్లో ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతీక్ జైన్ క్షేత్రస్థాయిలో పర్యటించి ఎలక్షన్ మెటీరియల్ పంపిణినిలో ఎలాంటి తప్పిదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ బూతులకు వెళ్లే అధికారులకు ఇచ్చిన ఎన్నికల మెటీరియల్ ని చెక్ చేశారు.ఎన్నికల సామాగ్రి, బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బాక్సులను పరిశీలించడం జరిగిందని చెప్పారు. సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగ ఏర్పాట్లు చేయాలన్నారు.ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సౌకర్యం కల్పించాలని సూచించారు. అదేవిదంగా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా 24 గంటలు విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలన్నారు. ఏమైనా లోపాలు కనిపిస్తే వెంటనే ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేయా లన్నారు. త్రాగునీరు, లైటింగ్, పార్కింగ్ ప్రదేశాలు, వచ్చిపోయేదారులలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రూట్ల వారీగా బస్సులు బయలుదేరే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ లు,ఎంపీడీవోలు, స్పెషల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముజాహిద్ పూర్‌లో ప్రచారంలో దూసుకెళ్తున్న కత్తెర గుర్తు అభ్యర్థి

**- కత్తెర గుర్తుకు ఓటేసి ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపెడతా**
**- ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తా**
**- కత్తెర గుర్తుకు ఓట్లు వేసి గెలిపించండి**
**- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పోమాల అనంతయ్య,**



**కులకచర్ల డిసెంబర్ 11 ప్రజాజ్యోతి :** కత్తెర గుర్తుకు ఓటేసి ఆశీర్వదిస్తే గ్రామ సేవకుడినై పని చేస్తా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల కష్టాలు తీరుస్తూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోమాల అనంతయ్య, అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోమాల అనంతయ్య, ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పార్టీ నాయకులు వార్డు మెంబర్ అభ్యర్థులతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కత్తెర గుర్తు కేటాయించడంతో కటింగ్ షాపులో ఓటర్లకు కటింగ్ చేశారు. గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇస్తున్నారు. మాటతీరు, ప్రజలతో మమేకమయ్యే తీరు యువతతో పాటు భారీ ఎత్తున మహిళలు ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో, ఈసారి సర్పంచ్ ఎన్నికల్లో అధిక మెజార్టీతో ఎన్నికయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదరిస్తే అభివృద్ధి చేస్తానని.. ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని ఓటర్లను వేడుకున్నారు. గ్రామంలో ఇంకా పరిష్కారం కావాల్సిన సమస్యలు ఎన్నో ఉన్నాయని, వాటిని అధికారులతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలు సంఘుల నాయకులు, గ్రామ ప్రజల సహకారంతో ముందుకు సాగుతానని, గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే కార్యక్రమాలు గ్రామ రహదారులు, శుద్ధి చేసిన తాగునీటి సరఫర, పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ఉండేలా చుడటం, యువతకు ఉపాధి అవకాశాలు. క్రీడా మౌలిక వసతులు, పాఠశాల, అంగన్వాడీల అభివృద్ధి, మహిళల శ్రేయస్సు కోసం ప్రత్యేక చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటేస్తే.. కష్టాలని తీరుస్తానని ఆయన మాటిస్తున్నారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరిస్తానని, రోడ్లను, మురికి కాల్వలను మరమ్మత్తు చేయించి అభివృద్ధి చేస్తానని ఆయన పేర్కొన్నారు. మహిళల, యువత అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తానని.. పరిపాలకునిగా కాకుండా సేవకునిగా అంకితభావంతో పని చేస్తాననితెలిపారు. అవసరమైన పుడు వైద్య శిబిరాలని ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన పరిపాలన అందిస్తానని హామీ ఇస్తున్నారు. కత్తెర గుర్తుకు ఓటేసి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్తానని వరాల జల్లు కురిపించారు.

– కమ్యూనిటీ భవనాలు, ప్రైమరీ హెల్త్ సెంటర్, లైబ్రేరి, నిర్మిస్తా

ముజాహిద్ పూర్, సర్పంచ్ అభ్యర్థి పోమాల అనంతయ్య, గ్రామ ప్రజలకు పలు హామీలు ఇచ్చారు. గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే.. మొట్టమొదటిగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, నుండి పెద్దవెల్కిచర్ల, ముజాహిద్ పూర్, గ్రామాల మీదుగా కుల్కచర్ల వరకు బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎస్సి మాల, మాదిగ, బీసీ, మైనార్టీలకు కమ్యూనిటీ భవనాలు, నిర్మించి వాటిలో మినీ లైబ్రేరిలు, ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే గ్రామంలో అత్యవసర చికిత్స కొరకు ప్రైమరీ హెల్త్ సెంటర్, నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

గ్రామంలో పలు కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలు మురుగు మోరి సమస్యలు వీటిని పూర్తిగా అండర్ డ్రైనేజీ నిర్మించి మురుగు కాలువ వ్యవస్థను అరికడతానని హామీ ఇచ్చారు. ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలో క్రీడాలకు పెట్టింది పేరు మన ముజాహిద్ పూర్, గ్రామం దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం గ్రామంలో క్రీడాలు, నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ముజాహిద్ పూర్, గ్రామ అనుబంధ తాండలకు లింకు రోడ్డు నిర్మాణాలు చేపడతానన్నారు. అదేవిధంగా గ్రామస్తులు యువజన సంఘాల నాయకులు, ఆయా పార్టీల నాయకులు, సహకరిస్తే ముజాహిద్ పూర్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగింది. గ్రామ అభివృద్ధి ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తాను ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ గ్రామ ప్రజలను కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం-కంటోన్మెంట్ బోర్డు సమన్వయం

**- కంటోన్మెంట్ వాణి కార్యక్రమం విజయవంతం - ఎమ్మెల్యే శ్రీగణేష్**





**బోయిన్‌పల్లి, డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేకంగా చేపట్టిన కంటోన్మెంట్ వాణి కార్యక్రమం బుధవారం రసూల్‌పుర గన్‌బజార్ కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం, కెంటోన్మెంట్ బోర్డు అధికారులను ఒకే వేదికపైకి తీసుకురావడం ఈ కార్యక్రమం ముఖ్య విశేషం. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను సంబంధిత శాఖాధికారులకు వినతిపత్రాల రూపంలో సమర్పించారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ ప్రాంతం ప్రత్యేక స్వభావం కలిగి ఉందని, కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని కంటోన్మెంట్ బోర్డు మరియు రాష్ట్ర ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల ప్రజా సమస్యలు పెరిగిపోయాయని పేర్కొన్నారు. ప్రజలు వివిధ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఒకే చోట అన్ని విభాగాల అధికారులను అందుబాటులోకి తీసుకురావడమే కంటోన్మెంట్ వాణి లక్ష్యమని తెలిపారు.వచ్చిన వినతుల పరిష్కారం కోసం కంటోన్మెంట్ బోర్డులో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించిన ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కూడా తమ శాఖలకు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిశీలిస్తారని అన్నారు. ప్రతి నెలా ఇదే విధంగా కంటోన్మెంట్ వాణి కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. సమస్యల పరిష్కారానికి తాను స్వయంగా అధికారులతో సమన్వయం చేస్తానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్‌కుమార్ ద్వివేది, ఎలక్ట్రిసిటీ, హెల్త్ %ఇ% శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగాధికారులు, బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తి, రెవెన్యూ, ఎలక్ట్రిసిటీ, సివిల్ సప్లై, హెల్త్, ఫారెస్ట్ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజలు సమర్పించిన వినతులను అధికారులు స్వీకరించారు.కార్యక్రమానికి సహకరించిన కంటోన్మెంట్ బోర్డు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు విభాగానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# పరిగి యువ క్రికెటర్ సాయి రిత్విక్ రాష్ట్ర స్థాయి క్రీడల్లో మెరిసి నేషనల్స్‌కు ఎంపిక

**- యువ క్రికెటర్‌కు మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సన్మానం**




**పరిగి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గతవారం నిర్వహించిన 69వ ఎస్జిఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) అండర్–14 క్రికెట్ స్టేట్ మీట్‌లో అద్భుతమైన ప్రతిభ కనబరచిన పరిగి యువ క్రికెటర్ సాయి రిత్విక్ నేషనల్స్‌కు ఎంపికయ్యాడు. వికారాబాద్ జిల్లా నుంచి మొట్టమొదటిసారిగా నేషనల్స్‌లో పాల్గొనబోతున్న ఈ క్రీడాకారుడుకి బుధవారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తన నివాసంలో ఘనంగా సన్మానించారు. సాయి రిత్విక్, పరిగి పట్టణానికి చెందిన కానిస్టేబుల్ రవికుమార్, టీచర్ సాహితీ దంపతుల కుమారుడు. బాల్యంలోనే క్రీడలపై ఆసక్తి పెంచుకున్న రిత్విక్ ఈసారి రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో తన ప్రతిభను నిరూపించి నేరుగా జాతీయ స్థాయికి దూసుకెళ్లడం విశేషం. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి మాట్లాడుతూ “పరిగి నుంచి జాతీయ స్థాయికి చేరుకోవడం అభినందనీయం. రాబోయే రోజుల్లో ఇంకా ఉన్నత స్థాయి క్రీడాకారుడిగా ఎదిగే అవకాశాలు పెద్దవిగా ఉన్నాయి” అని పేర్కొన్నారు. రిత్విక్‌ను ప్రోత్సహించి తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, మురళీకృష్ణను కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మండల పార్టీ అధ్యక్షులు ఆర్.ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, జాక్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఆపదమొక్కులవాడు కే.శ్రీనివాస్



**మోమిన్ పెట్ డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** మోమిన్ పేట. మండల పరిధిలోని వె ల్చాల్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి కావలి శ్రీనివాస్ అందరికీ అందుబాటులో ఉంటూ అందరి మన్ననలు, పొందుతూ తనదైన శైలిలో ఓటర్లను ఆకర్షిస్తూ ఒక్కసారి తనకు అవకాశం ఇచ్చి చూడండి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తాను అంటూ తనకు వచ్చిన ఉంగరం గుర్తును చూపిస్తూ మొదటి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిఆదరించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామంలో వాడ వాడ ప్రచారం నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఓటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి రత్నయ్య




**మోమిన్ పేట డిసెంబర్ 10 (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి జోగురత్నయ్య ప్రచారంలో దూసుకుపోతూ తనదైన శైలిలో ఓటర్లను ఆకర్షించుకుంటున్నారు. తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందే విధంగా చూస్తాను. అలాగే ప్రభుత్వం,ద్వారా అధిక నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను. అందుకు గ్రామ ప్రజలు నాకు మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించాలని కోరుతున్నాను.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకే సర్పంచ్‌గా పోటీ చేస్తున్నాను

**- కోల్కొందగ్రామ సర్పంచ్ అభ్యర్థి కరణం కీర్తి రామకృష్ణ యాదవ్**



**మోమిన్ పేట డిసెంబర్ 10(ప్రజాజ్యోతి) :** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకే గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కరణం కీర్తి రామకృష్ణ యాదవ్ పోటీ చేస్తున్నానన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కోల్కుంద గ్రామంలోని హనుమాన్ మందిరంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా నెరవేరుస్తానని, గ్రామస్తుల సమక్షంలో దైవసాక్షిగా ప్రమాణం చేశారు. అనంతరం ఆమె గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గతంలో మా కుటుంబం నుంచి మా అత్తమ్మ మరియు మా అక్క సర్పంచ్ గా ఎంపిటిసిగా అనేక కార్యక్రమాలు చేస్తూ గడపగడపకు సంక్షేమ ఫలాలను అందించిన ఘనత మా కరణం కుటుంబానికి దక్కుతుందన్నారు. ఇందులో భాగంగానే నేడు మహిళా రిజర్వేషన్ రావడం వల్ల మళ్ళీ నేను కరణం రామకృష్ణ భార్యగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నాను. గ్రామంలో ప్రచారం నిర్వహిస్తుంటే ప్రతి ఇంటి నుంచి విశేషఆదరణ లభిస్తుందని, గతంలో మా కుటుంబం చేసిన అభివృద్ధి పనులే దర్శనమిస్తున్నాయని, అన్నా రు.మా కరణం కుటుంబం చేసిన అభివృద్ధి పనులే నా విజయానికి శ్రీరామరక్షక గా నిలుస్తాయన్నారు. అందుకు నాకు వచ్చిన ఉంగరం గుర్తుకు ఓటు వేసి, నేను ఎన్నికల బరిలో నిలబెట్టిన వార్డ్ మెంబర్లను, అందరిని గెలిపించాలని, గ్రామస్తులందరి ఆశీర్వాద బలంతో మళ్లీ ప్రజాసేవ చేసే భాగ్యం ఓటర్స్ దేవుళ్ళు ఆశీర్వదించి, భగవంతుని, దయతో మళ్లీ సర్పంచిగా నన్ను గెలిపించాలని, కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్




**బోయిన్‌పల్లి, డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో తిరుమలగిరి లాల్‌బజార్‌లోని సన్ వెస్లీ చర్చిలో క్రిస్మస్ కంటాట కార్యక్రమం, క్రిస్మస్ సెలబ్రేషన్స్ బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ హాజరై పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, సేవ, త్యాగం, క్షమ అనే సద్గుణాలు సమాజ నిర్మాణానికి దారిదీపాలుగా నిలుస్తాయి. ఈ విలువలను మన జీవన విధానంగా మార్చుకుంటేనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు నెలకొంటాయి. ప్రజలందరూ ఏసుక్రీస్తు చూపిన మార్గాన్ని అనుసరించాలని ఆయన అన్నారు.అలాగే ఇలాంటి శాంతి సందేశాన్ని అందించే వేడుకను నిర్వహించిన పాస్టర్లను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీ ముదిరాజ్, పాస్టర్లు అరుణ్, జూలియస్, జీవరత్నం, మనోహర్, యోనా, సతీష్ దివాకరన్, మహేష్ సుధీర్, జెరోమ్, ఆనంద కుమార్, దినకరన్, సోలోమన్, రాజేశ్వర్ సోలోమన్, శాంసన్ సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరుగుతున్న నవాహినిక మహాభారత ప్రవచన మహా యజ్ఞం

జగిత్యాల టౌన్, డిసెంబర్ 10, ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్ లోని రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరుగుతున్న నవాహినిక మహాభారత ప్రవచన మహా యజ్ఞం రోజు ఐదవ రోజుకు చేరింది. ఈ మహాభారత ప్రవచన మహా యజ్ఞం భక్తులతో హాలు కిటకిటలాడింది ఈ మహా యజ్ఞం ప్రవచనం శృంగేరి శారదా పీఠం ఆస్థాన పండితులు, ప్రవచన నిధి, సనాతన సవ్యసాచి డాక్టర్




బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి చే అద్భుతంగా సాగిపోతున్నది ఈ ప్రవచన జ్ఞాన యజ్ఞం కు వచ్చే భక్తుల సంఖ్య రోజుకు పెరుగుతున్నది. ఐదవ రోజున జరిగిన మహాభారతంలోని ప్రతి ఘట్టం కండ్లకు కట్టినట్టు వినిపించారు వీరి ప్రవచనాలకు ప్రతి ఒక్కరూ మంత్రం ముగ్దులై విన్నారు ఈ ఐదవ రోజు న శ్రీకృష్ణ జననం ద్రౌపతి స్వయంవరం ఘట్టాలను కళ్లకు కట్టినట్టు చెప్పారు ధర్మం మీద విశ్వాసం కోల్పోవద్దని మనల్ని కాపాడే ధర్మమే అని ఆపదనిచ్చే సంపద శాశ్వతం కాదని మనశ్శాంతిని దూరం చేస్తున్నదని, ధర్మం మీద విశ్వాసం కోల్పోవద్దని మనల్ని కాపాడేది ధర్మమే అని అన్నారు ధర్మాన్ని ఆచరించడం వల్ల ఆయుష్షు పెరుగుతుందని అధర్మ కార్యాల వల్ల ఆయుష్షు క్షీణిస్తుందని పెద్దలను ఆదరించకపోవడం అధర్మంగా ప్రవర్తించడం ఉత్తమ లక్షణం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు చెట్ల చంద్రశేఖర్,శ్రీనివాస్ మార కైలాసం కోటగిరి శ్రవణ్ కుమార్ బోనగిరి రామనారాయణ మున్సిపట్ల దేవేందర్ సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మానవ హక్కుల దినోత్సవం

జగిత్యాల టౌన్,డిసెంబర్ 10, ప్రజాజ్యోతి
ప్రతి సంవత్సరం డిసెంబర్ 10ను మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచం జరుపుకుంటుంది. రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచంలో శాంతి, సమానత్వం, గౌరవం నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి 1948లో ప్రకటించిన సార్వత్రిక మానవ హక్కుల హక్కుల ప్రకటనకు గుర్తుగా ఈ



దినోత్సవం నిర్వహిస్తారు. అందులో భాగంగా బుధవారం రోజున జగిత్యాల జిల్లా అఖిల భారత మానవ హక్కుల పరిషత్ ఆధ్వర్యంలో జగిత్యాల డబుల్ బెడ్ రూమ్ అర్బన్ కాలనీ లో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రజలు మధ్య నిర్వహించారు ఈ సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ మనము సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, వివక్ష, హింస వంటి విషయాలను ఆలోచించడానికి, వాటిని తొలగించడంలో మన పాత్రను గుర్తించడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రభుత్వాలు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు మానవ హక్కులను పరిరక్షించడంలో బాధ్యతగలవాడే. ఇల్లులోనైనా, స్కూలులోనైనా,కార్యాలయంలోనైనా మన ముందు ఉన్న వ్యక్తి ఒక మనిషిగా గౌరవం పొందేలా వ్యవహరించడం నిజమైన మానవ హక్కుల ఆచరణ అని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు గుడురీ రాజు, సెక్రటరీ టి.ప్రశాంత్ ఉద్యమకారుల రాష్ట్ర సెక్రటరీ గాజుల శ్రీనివాస్ గౌడ్ జిల్లా బీసీ మహిళా సంఘం అధ్యక్షురాలు గంగం జల సమాచార హక్కు చట్టం జిల్లా చైర్మన్ గుర్రాల జమున బల్గూరి శ్రీనివాస్,కుంబోజు బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒకే రోజు 6 లక్షల విలువ గల రెండు రోజుల ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ డిసెంబర్ 10: ప్రజాజ్యోతి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చిర్లవంచ గ్రామానికి చెందిన బొంగిని అభిలాష్ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వంనుండి 3 లక్షల 50 వేల,వేములవాడ




పట్టణానికి చెందిన వేద శ్రీ కు 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకుడబ్బులు మంజూరు చేపించారు ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు

## జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘంసభ్యులవారిఆధ్వర్యంలో కొండగట్టు అగ్ని ప్రమాద బాధితులకు చేయుత

జగిత్యాల రూరల్, డిసెంబర్ 10, ప్రజాజ్యోతి
జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘంసభ్యులవారిఆధ్వర్యంలో



బ్రతుకు దెరువు కోసం కొండగట్టుకు వచ్చి చిన్న దుకాణాల్లో బొమ్మలు, గాజులు, పిల్లలకు ఆట వస్తువులు అమ్మి జీవనోపాది పొందుతున్న కుటుంబాలు కొద్ది రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రులైన వారికి మేము సైతం ఉన్నామంటు జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం సభ్యులు, మరియు అనుబంధ హోల్ సేల్ వ్యాపారస్తులు చేయూత అందజేశారు, లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అధ్యక్షులు దీటి అజయ్య పటేల్ ఆద్వర్యంలో 8 కుటుంబాలకు మరియు మిగతా 15 కుటుంబాలకు లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ జగిత్యాల తరఫున వారికి నిత్యవసర వస్తువులు అందజేశారు దాదాపు 8 కుటుంబాలకు ఆ దుప్పట్లు, రగ్గులు, బెడ్ షీట్స్ చెవుల రాజలింగయ్య పటేల్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు అందించారు. జగిత్యాల లేడీస్ ఎంపోరియం సంఘం ద్వారా భారత్ క్లాత్ సారి సెంటర్ కటుకం అమర్నాథ్ ఆ కుటుంబాలకు 23 చీరేలు అందజేసారు. ఈ కార్యక్రమంలో లేడీస్ ఎంపోరియం అసోసియేషన్ సంఘం అద్యక్షులు దీటి అజయ్య పటేల్, గౌరవ అద్యక్షులు కొత్తపెల్లి నాగభూషణం, గాజుల మల్లికార్జున్, కోట శ్రీనివాస్, మరియు ఊటూరి శ్రీదర్, నీలి వేణుమాధవ్, కైలాష్ పతి అజీజ్ నూరి, కొక్కుల రమేష్, శ్రీనివాస్ బి శ్రీనివాస్, మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

## "మానవ హక్కుల దినోత్సవం అనేది మనిషి విలువను గుర్తుచేసే రోజు

### ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్

జగిత్యాల అర్బన్ , డిసెంబర్10, ప్రజాజ్యోతి
మానవ హక్కుల హక్కుల ప్రకటనకు గుర్తుగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 10ను మానవ హక్కుల దినోత్సవంగా ప్రపంచం జరుపుకుంటుంది. రెండో ప్రపంచ యుద్ధానంతరం ప్రపంచంలో శాంతి, సమానత్వం, గౌరవం నెలకొల్పడానికి ఐక్యరాజ్యసమితి 1948లో ప్రకటించిన సార్వత్రిక మానవ హక్కుల హక్కుల ప్రకటనకు గుర్తుగా ఈ దినోత్సవం నిర్వహిస్తారు. మనిషి ఏ దేశానికి చెందినవాడైనా, ఏ మతం, జాతి, భాష, వర్గానికి చెందినవాడైనా అందరికీ సమానమైన హక్కులు ఉన్నాయని ఈ రోజు మరొకసారి గుర్తు చేస్తుంది అని ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్ అన్నారు తను మాట్లాడుతూ మానవ హక్కులు అంటే మనిషి పుట్టుకతోనే పొందే ప్రాథమిక హక్కులు జీవన హక్కు, విద్యా హక్కు, వ్యక్త స్వేచ్ఛ, గౌరవంతో జీవించే హక్కు, న్యాయానికి చేరుకునే హక్కు, దోపిడీ నుండి రక్షణ. ఇవి కేవలం చట్టాల విషయమే కాకుండా మనిషి మనిషిపై కనబరిచే



గౌరవానికి ప్రతిరూపం. ప్రతి సంవత్సరం ఈ డిసెంబర్ 10 వ తారీకు రోజున నిర్వహించుకుంటాము నేడు మనము సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అసమానతలు, వివక్ష, హింస వంటి విషయాలను ఆలోచించడానికి, వాటిని తొలగించడంలో మన పాత్రను గుర్తించడానికి ఒక అవకాశంగా నిలుస్తుంది. ప్రభుత్వాలు మాత్రమే కాదు, ప్రతి పౌరుడు మానవ హక్కులను పరిరక్షించడంలో బాధ్యతగలవాడే. ఇల్లులోనైనా, స్కూలులోనైనా,కార్యాలయంలోనైనా మన ముందు ఉన్న వ్యక్తి ఒక మనిషిగా గౌరవం పొందేలా వ్యవహరించడం నిజమైన మానవ హక్కుల ఆచరణ అని అన్నారు మానవ హక్కుల దినోత్సవం మనకు చెబుతున్న సందేశం స్పష్టంగా ఉంటుంది "హక్కులు మనిషిని గౌరవిస్తాయి గౌరవం మనిషిని గొప్పచేస్తుంది." మన సమాజం హక్కులను గౌరవించేలా మారితేనే మన దేశం న్యాయం, శాంతి, సమానత్వం వైపు దృఢంగా ముందుకు సాగుతుంది.

## ఎన్నికల నియమావళి అమలే లక్ష్యం

### బుగ్గారం రైతు వేదికలో అభ్యర్థులకు అవగాహన సదస్సు

బుగ్గారం, డిసెంబరు 10 (ప్రజాజ్యోతి): రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నదే లక్ష్యంగా బుగ్గారం మండల రైతు వేదికలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై బుధవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 10 గ్రామాల నుంచి సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులు పెద్ద సంఖ్యలో హాజరై, ఎన్నికల నిబంధనలపై స్పష్టత పొందారు. అధికారులు తమ ప్రసంగాల్లో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి అభ్యర్థి ఖర్చుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. సర్పంచ్ అభ్యర్థి లక్ష యాభై వేలు, వార్డ్ సభ్యులు ముప్పై వేలకు మించరాదు అని ఎన్నికల ఖర్చుల పరిమితిని దాటితే అనర్హత వేటు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. డబ్బుల పంపిణీ, మద్యం, వస్తువుల ప్రలోభాలు, భయభ్రాంతులకు గురిచేసే చర్యలు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. మైక్ సెట్ల వినియోగం, వాహనాలపై ప్రచారం, గోడ రాతలు, ఫ్లెక్సీల ఏర్పాటుకు సంబంధించి ముందస్తు అనుమతులు తప్పనిసరి అని



వివరించారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాన్ని అరికట్టేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. అభ్యర్థులు ఎన్నికల నియమాలను గౌరవిస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని అధికారులు సూచించారు. ప్రజలు సైతం స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఎన్నికల వ్యయ పరిశీలకులు మనోహర్, సహాయ ఎన్నికల పరిశీలకులు శ్రీనివాస్, ఎంపీడీఓ సుమంత్, తహసీల్దార్ భువనేశ్వర్, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు , ఎంపీవో అఫ్జల్ మియా, పంచాయతీ కార్యదర్శులు, పోటీ చేస్తున్నా అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## 42% బిసి రిజర్వేషన్ 9th షెడ్యూల్లో చేర్చాలి

### న్యూఢిల్లీ జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున బి సీ ల నిరసన కార్యక్రమం

కరీంనగర్ టౌన్ డిసెంబర్ 10 (ప్రజాజ్యోతి)
తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలనే డిమాండ్‌తో న్యూఢిల్లీ



జంతర్మంతర్ వద్ద నిరసన కార్యక్రమం తెలియజేయడం, జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి మాట్లాడుతూ దేశ జనాభాలో సుమారు 63% బీసీలు ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో తగిన ప్రాతినిధ్యం లేకుండా బీసీ సమాజం నిర్లక్ష్యానికి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

బీసీలకు 42% రిజర్వేషన్ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టబద్ధత ఇవ్వాలి.

-స్థానిక సంస్థలలో 50% బీసీ రిజర్వేషన్‌ను వెంటనే అమలు చేయాలి.

– విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి.

– కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.

– బీసీ విద్యార్థులకు ఉన్నత విద్యలో 50% రిజర్వేషన్ అమలు చేయాలి.

– బీసీ విద్యార్థులకు 10కే ర్యాంక్ కాప్ తొలగించి 100% ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి.

– బీసీ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను కాలయాపన లేకుండా వెంటనే చెల్లించాలి.

– బీసీలకు సంబంధించిన అన్ని సంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేయాలి.

బీసీ సమాజానికి న్యాయం జరిగే వరకు ఉద్యమం ఆగదని, బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కుల కోసం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, తెలంగాణ బిసి విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకరి పోతరాజు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తౌటం సత్యం, కరీంనగర్ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగ్ రోజు శ్రీనివాస్, కరీంనగర్ బిసి మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## మొదటి విడత పోలింగ్ కు కట్టుదిట్టమైన భద్రత:జిల్లా ఎస్పీ

### గ్రామ పంచాయతీ మొదటి విడత పోలింగ్ సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు.

కొనరావుపేట: డిసెంబర్.10(ప్రజా జ్యోతి)
మొదటి విడత గ్రామ పంచాయితీ ఎన్నికలు జరుగు మండలాలలో ఎన్నికలు పురస్కరించుకొని బందోబస్త్ కు వచ్చిన పోలీస్ సిబ్బందికి ఆయా పోలీస్ స్టేషన్లలో ఎన్నికల





విధులపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..పోలింగ్ జరుగు సమయంలో,ఓట్ల లెక్కింపు సమయంలో పోలీస్ అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఓట్ల లెక్కింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో ప్రతి పోలీస్ అధికారి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల సమయంలో రూట్ మొబైల్ పోలీస్ అధికారులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ,పోలింగ్ కేంద్రాలు,ఇతర ప్రాంతాల్లో గుంపులుగా లేకుండా జాగ్రత్తపడాలన్నారు. ఏదైన సమస్య తలెత్తినప్పుడు సంబంధిత అధికారులను సమచారం అందించాలన్నారు. ఎస్పీ వెంట పోలీస్ అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బార్ అధ్యక్షుడు గుడిసె సదానందం

వేములవాడ డిసెంబర్10 ప్రజాజ్యోతి
భారత రాష్ట్ర సమితి, (బిఆర్ఎస్) పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ను బుధవారం రాజన్న సిరిసిల్ల పార్టీ కార్యాలయంలో లో వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె



సదానందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియామకం కావడం పట్ల సదానందం కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి ఉన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎంఈఓ కి వినతి

జమ్మికుంట, డిసెంబర్10( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్, మారబోయిన అంజిబాబు జమ్మికుంట మండల విద్యాధికారి



హేమలతకి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు.. కొద్దిపాటి జీతంతో పని చేస్తున్నప్పటికీ టీచర్స్ కి 8 గంటల పని కంటే ఎక్కువ చెపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలల్లో ఉద్యోగ భద్రత లేకుండా ఏ సమయంలోనైనా తొలగించే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పిఫ్, ఈఎస్ఐ బెనిఫిట్ అందరికి లేదని, సాధారణ సెలవులు కల్పించాలని, ప్రభుత్వ సెలవు దినాలలో అదనంగా పని చేసినట్లయితే జీతం యాజమాన్యం చెల్లించాలని కోరారు. ఉపాధ్యాయురాలకు ప్రతి పాఠశాలలో వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని కోరారు. మహిళ టీచర్స్ కి కనీసం క్లాస్ లో కూర్చోకుండా చేస్తున్నారని, వరుసగా 9గంటలు కూర్చోకుండా ఇబ్బందులకు గురిచేస్తురాని, నిబంధనల ప్రకారం ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఈఓ ని కోరారు.. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంఈఓ సమస్యలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు.

## రైమండ్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

- సత్తుపల్లి అభివృద్ధి చెందటం ఆనందకరం ఎమ్మెల్యే



**సత్తుపల్లి డిసెంబర్10(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి దినదినాభివృద్ధి చెందటం ఆనందకరమని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం కాకర్లపల్లి రోడ్డు ఆపోజిట్ లో ఉన్న రైమండ్ షోరూమ్ ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి రోజురోజుకు ఎంతో అభివృద్ధి చెందుతూ, మహానగరాలతో పోటీ పడుతుందని, ఈ విధంగా అభివృద్ధి చెందటం వల్ల నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందని, ప్రజలకు కావలసిన వస్తువులు దూర ప్రాంతాలకు వెళ్లి తీసుకునే అవసరం లేదని, ఇంకా, ఇంకా అభివృద్ధి చెందాలని, ఎందరికో ఉపాధి కల్పించాలని రైమాండ్ యజమానులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను సిబ్బంది శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,దూదిపాల రాంబాబు, యూనిస్, కాంగ్రెస్ నాయకులు అభిమానులు ఉన్నారు.

## గెలుపే ధ్యేయంగా కాకర్ల రేవతి ప్రచారం

- కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం
- గెలిపించండి, అభివృద్ధి చేస్తాను కాకర్ల రేవతి



**సత్తుపల్లి డిసెంబర్10(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామపంచాయతీలో సర్పంచ్ అభ్యర్థిగా కాకర్ల రేవతి కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి ముమ్మర ప్రచారం సాగించారు. బుధవారం గంగారం,ప్రకాష్ నగర్ కాలనీలో వార్డు,వార్డు తిరుగుతూ ప్రతి ఒక్కరిని పరిచయం చేసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడ్డానని,ప్రతి ఒక్కరు నన్ను ఆదరించాలని,మీ ఆడబిడ్డగా గెలిపించాలని, పెద్దలు ఆశీస్సులు, అధిష్టానం, కాంగ్రెస్ పెద్దలు నన్ను నమ్మి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంచారని, ప్రతి ఒక్కరు కత్తెర గుర్తుపై మీ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ప్రజలకు విన్నవించారు. గత ప్రభుత్వం కూడా నిరు పేదలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ పార్టీ మాత్రం నిరుపేదల కోసమే ఉచిత విద్యుత్, ఉచిత రవాణా,500 రూపాయలకే గ్యాస్, రైతులకు బోనస్,రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, బృహత్తర ప్రణాళికతో నిరుపేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధికి దోహదపడుతుందని,ప్రతి ఒక్కరు నాపై నమ్మకం ఉంచి గెలిపించాలని వేడుకొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలోనే ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది అన్నారు. అభివృద్ధి చేసే వారిని ఆదరించి గెలిపించాలని కోరారు.

## గొంతు కోసుకున్న వ్యక్తికి ఆపరేషన్ చేసి ప్రాణాలు కాపాడిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు







**కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 10, ప్రజా జ్యోతి** గొంతు కోసుకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక వ్యక్తికి పాల్వంచ ప్రభుత్వ వైద్యులు శస్త్ర చికిత్స చేసి ప్రాణాలు కాపాడారు, ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియాలోని నూడుల్స్ పాయింట్ లో మాస్టర్ గా పనిచేసే వెస్ట్ బెంగాల్ కు చెందిన బిశాల్ తమంగ్ 35(సం) గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం చేసుకోగా అతని పరిస్థితి విషమం ఉండడంతో అత్యవసర చికిత్స నిమిత్తం కోసం వరంగల్ ఎంజీఎం కు వెళ్లాలని జి జి హెచ్ జిల్లా ఆసుపత్రి వైద్యులు సూచించారు, బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా ప్రధాన ఆసుపత్రిలో సమన్వయ అధికారి డాక్టర్ జి .రవిబాబుతక్షణమే పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని చరవాణి ద్వారా ఆపరేషన్ కు ఏర్పాట్లు చేయాలని డాక్టర్ రవిబాబు కోరారు, ఈ విషయం తెలుసుకున్న పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి శస్త్ర చికిత్సల విభాగం డాక్టర్లు, సిబ్బంది తక్షణమే చేరుకొని రెండు గంటల శ్రమించి వ్యక్తి ప్రాణాలు కాపాడగలిగారు, ఈ యొక్క శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ జి .రవిబాబు ఈ ఎన్ టి ,డాక్టర్ సోమరాజు దొర (జనరల్ సర్జన్) డాక్టర్ రామ్ రాంప్రసాద్ , డాక్టర్ ప్రసాద్ (మత్తు వైద్య నిపుణులు) ఆపరేషన్ థియేటర్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ యొక్క ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి ఐసియు కొరకు ప్రత్యేకంగా అంబులెన్స్ ఏర్పాటు చేసి స్వయంగా డాక్టర్ ప్రసాద్ , సహాయక సిబ్బంది నరసింహ వెళ్లి భద్రాచలం ఆసుపత్రిలో ఐసియు సురక్షితంగా అడ్మిట్ చేసిన వైద్య నారాయణ అనే నానుడిని నిరూపించిన వైద్యులు. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకున్న బిశాల తమంగు..దిగ్విజయంగా ఆపరేషన్ పూర్తి చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన డి సి హెచ్ ఎస్ డాక్టర్ జి.రవిబాబు , పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లను.. సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

## గ్రామపంచాయతీ ఎన్నికలకు విస్తృత ఏర్పాట్లు

**భద్రాచలం టౌన్,డిసెంబర్ 10(ప్రజాజ్యోతి)** భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, మండల అభివృద్ధి అధికారి నారాయణ తెలిపినారు. భద్రాచలం గ్రామ పంచాయతీ పరిధిలో 60 కేంద్రాలు ఉన్నట్లు, 10 లొకేషనలలో ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ పోలీస్ శాఖ వారితో బందోబస్తు ఏర్పాట్లు చేశామని, అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా సహకరించాలని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మార్వో దనియాల వెంకటేశ్వర్లు , ఎండిఓ నారాయణలు కోరారు.

## కారుకు బ్రేకులు వేసిన కాంగ్రెస్ అభ్యర్థి వెంకటమ్మ

- రామనగరం సర్పంచ్ కాంగ్రెస్ అభ్యర్థి ఏకగ్రీవం - తొలి బోణీ చేసిన ఒంటెద్దు వెంకటమ్మ
- నమ్ముకున్న ప్రజలకు మెరుగైన పాలనందిస్తా - అధిష్టానం ఆదేశాల మేరకు గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను





**సత్తుపల్లి డిసెంబర్10(ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని రామానగరం గ్రామపంచా యతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ నుండి ఒంటెద్దు వెంకటమ్మ, బి.ఆర్.ఎస్ పార్టీ నుంచి యాగంటి రమాదేవి నామినేషన్ దాఖలు చేశారు. రామానగరం అంటేనే జిల్లాలోని అత్యంత ఘాటుగా ఉండే రాజకీయం. రమాదేవి భర్త బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుగా రెండు పర్యాయాలు చేసి ఉన్నారు. గ్రామస్తులంతా మంచి పోటీ ఉంటుందని, గెలుపు ఎవరిదో ఊహించని స్థితిలో రామానగరం ఉంది. కానీ నామినేషన్ విత్ డ్రా సమయంలో ఎవరు ఊహించినటువంటి, ఎవరు అనుకోని విధంగా,యాగంటి రమాదేవి తమ నామినేషన్ విత్ డ్రా చేసుకుంది. రామానగరం గ్రామస్తులు రాజకీయ రసవత్తంగా ఉంటుంది అనుకొని, ఎవరికివారు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేయలేదు. కానీ ఊహించని రీతిలో నామినేషన్ ఉపసంహరణ జరగటంతో కాంగ్రెస్ పార్టీ తొలి బోణీ రామనగరంలో ప్రారంభమైంది. ఆ గ్రామంలో ఏ ఒక్క అభ్యర్థి అయిన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే బాగుండేదని,నాలుక కరుచుకుంటున్నారు. ఈ సందర్భంగా ఒంటెద్దు వెంకటమ్మ సర్పంచ్ ఏకగ్రీవ అవడం కాంగ్రెస్ పార్టీలో తొలి విజయం సాధించామని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వెంకటమ్మ మాట్లాడుతూ అధిష్టానం శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్, కాంగ్రెస్ నాయకులు ,గ్రామ ప్రజలు నన్ను నమ్ముకొని, నాపై అభిమానం ఉంచి, నా నామినేషన్లకు సహకరించి, కాంగ్రెస్ పార్టీ గెలిస్తేనే అభివృద్ధి ఉంటుందని, గ్రామ ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కారాలు చేస్తున్నాను. మీరు అనుకున్నట్టుగానే గ్రామానికి మంచి నిధులు తీసుకొచ్చి, అభివృద్ధి పదంలో ముందు ఉంచుతానని, గ్రామ ప్రజలు, పెద్దలు మీ అడుగుజాడల్లో నడుచుకుంటూ,ఎవరికి ఇబ్బంది రాకుండా చూస్తానని, ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పరిపాలన ప్రారంభించే నాటినుండి ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు కచ్చితంగా కావాలని,మీ అడుగుజాడల్లో నిలబడి ప్రజాపాలన అందించి, రామనగరం గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని తెలియజేశారు.

## పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - పోలింగ్ సరళి పరిశీలన కొరకు కలెక్టరేట్‌లో 7 స్క్రీన్లు ఏర్పాటు
- 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక గ్రామ పంచాయతీ ఎన్నికల పర్యవేక్షణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లుజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేస్తున్న వెబ్ క్యాస్టింగ్ మానిటరింగ్ సెల్ ను బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలు 7 మండలాలకు సంబంధించి జరుగుతున్నాయని,వీటిలో మొత్తం 360 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, 1006 సాధారణ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలు,వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టామని తెలిపారు.క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళీ పర్యవేక్షించేందుకు మండలానికి ఒకటి చొప్పున కలెక్టరేట్ లో మానిటరింగ్ సెల్ లో 7 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి విడత పోలింగ్ ప్రక్రియను కలెక్టర్ తో పాటు సాధారణ పరిశీలకులు ఇతర ఉన్నతాధికారులు నిశితంగా పరిశీలించి, సజావు ఎన్నికల నిర్వహణకు పర్యవేక్షణ చేస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రతి మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సరిగా పనిచేస్తున్నాయో లేదో చివరిసారి క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె.శ్రీనివాసరావు, ఈడిఎం దుర్గాప్రసాద్, టెక్నికల్ టీం సభ్యులు హనుమా చారి, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఈ- కేవైసీ కారణంతో దేశంలో ఎన్ని రేషన్ కార్డులను రద్దు చేశారు

- ఆ వివరాలు, ప్రస్తుతం ఉన్న కార్డుల గణాంకాలు తెలపండి
- 14వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలం లక్ష్యం, బిడ్ల వివరాలేంటి
- ఆరో విడత మైనింగ్ లీజులు, తెలంగాణలో వీటి పరిధిలోని ఖనిజ గనుల పరిస్థితి ఏంటి
- లోక్ సభలో ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖితపూర్వక సమాధానాలిచ్చిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నిముబెన్ జయంతి భాయ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక లబ్ధిదారులు బయోమెట్రిక్ ఆధార్ ధ్రువీకరణ (ఈ-కేవైసీ) చేయించుకోలేదనే కారణంతో రాష్ట్రాల వారీగా అక్టోబర్ నాటికి రద్దయిన రేషన్ కార్డులు, ప్రస్తుతం ఉన్న కార్డుల గణాంకాలు తెలపాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా బుధవారం ఈ అంశంతో పాటు 14వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలం లక్ష్యం, బిడ్ల వివరాలు,ఇంకా..ఆరో విడత మైనింగ్ లీజులు, తెలంగాణ రాష్ట్రంలో ఖనిజ గనుల పరిస్థితి తెలపాల్సిందిగా కోరారు. ఈ ప్రశ్నలకు కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి జీ.కిషన్ రెడ్డి, కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు,ఆహార, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బాంభాణియా వేర్వేరుగా లిఖితపూర్వక సమాధానాలిచ్చారు. తెలంగాణలో మొత్తం రేషన్ కార్డులు 56,60,367,రద్దయినవి 1,40,947 నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ (ఎన్ఎఫ్ సీఏ) నిబంధనల మేరకే లబ్ధిదారుల గుర్తింపు, జాబితాల నిర్వహణ ఉంటుందని దేశంలో అక్టోబర్ నాటికి గణాంకాల ప్రకారం 20,29,52,938 రేషన్ కార్డులు ఉన్నాయని, తెలంగాణలో 56,60,367 మంది కార్డులు కలిగి ఉన్నారని కేంద్ర, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతి భాయ్ బాంభణియా తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 2020 నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు 1,40,947 రేషన్ కార్డులు రద్దు అయ్యాయని, అయితే అనర్హులు, చనిపోయిన వ్యక్తుల కార్డులే తొలగించామని, ఈ-కేవైసీ కారణంతో ఎక్కడ కూడా కార్డుల తొలగింపు నమోదు కాలేదని వివరించారు. 14వ విడత వాణిజ్య బొగ్గు గనుల వేలంలో బిడ్ల సమర్పణకు ఈ నెల 15 వరకు గడువు ఏడాదికి 35.41 మిలియన్ టన్నుల ఉత్పత్తిని అందించే సామర్థ్యం కలిగి ఉండి దేశ వ్యాప్తంగా మొత్తం 41 వాణిజ్య బొగ్గు గనులకు సంబంధించిన వేలం ప్రక్రియ అక్టోబర్ 29న ప్రారంభం కాగా ఇందులో తెలంగాణ నుంచి ఒక గని ఉందని, ఈనెల 15వ తేదీ నాటికి బిడ్ల సమర్పణకు గడువు ముగుస్తుందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి రంగాన్ని మరింత బలోపేతం చేయడం లక్షమని, ఉక్కు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ ఎంఎస్ టీసీ లిమిటెడ్ ద్వారా ఈ - వేలం నిర్వహిస్తామని తెలిపారు. పర్యావరణ రక్షణ చట్టం 1986, అటవీ సంరక్షణ చట్టం 1980ల ద్వారా జీవవైవిధ్యం, గాలి, నీటి నాణ్యత దెబ్బతినకుండా, ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన పునరావస వసతి సౌకర్యాలు కల్పించేలా చూస్తామని పేర్కొన్నారు.తెలంగాణలో వేలానికి రెండు ఖనిజ బ్లాక్ లు ఆరో విడతలో వివిధ రాష్ట్రాల్లో వేలానికి ప్రతిపాదించబడిన ఖనిజ గనుల బ్లాక్ లకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పరిధిలో రెండు ఉన్నాయని కేంద్ర మంత్రి తెలిపారు.రసాయన మూలకమైన వెనాడియం, ఇంకా టైటానియం,అల్యూమినియం, లేటరైట్ ఖనిజ నిక్షేపాల గనులు ఇందులో ఉన్నాయని, ఖచ్చితమైన ప్రణాళికతో గనుల ప్రభావిత ప్రాంతాల్లో నిర్వాసితులకు లబ్ధి కలిగేలా ముందుకెళతామని వివరించారు.

### జ్యూడిషల్ కోర్ట్ ప్రాంగణంలో

## మానవ హక్కుల దినోత్సవం

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 10(ప్రజాజ్యోతి)** భద్రాచలం జ్యూడిషల్ కోర్టు ప్రాంగనంలో బుధవారం మానవ హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న న్యాయమూర్తి శివ నాయక్ మాట్లాడుతూ సమాజం లో అందరికీ గౌరవం, స్వేచ్ఛ, న్యాయం' అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నారన్నారు. జాతి, కులం,లింగం లేదా మరే ఇతర హోదాతో సంబంధం లేకుండా మానవలందరకి స్వేచ్ఛా, సమానత్వం,భావ ప్రకటన లాంటి మౌలిక హక్కులు ఉంటాయి. పరిస్థితులతో సంబంధం లేకుండా ప్రతీ వ్యక్తి సమాజంలో ఒక సభ్యుడిగా అనుభవించే కనీస హక్కులనే మానవ హక్కులు అంటరాని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషన్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ దుర్గా భవాని , బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, హై కోర్టు న్యాయవాది దేవల్ల రాఘవులు, భద్రాచలం బార్ అసోసియేషన్ నుండి పి శ్రీనివాసచారీ, సి హెచ్ నాగ అంబేద్కర్, అవులూరు సత్యనారాయణ, బండారు రమేష్, లలిత పాల్గొన్నారు.



### వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి

## హెచ్‌పివి వాక్సిన్ గురించి ఒకరోజు శిక్షణ

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** నేటి నుండి ఉదయం 10 గంటలను ఐ.డి.ఓ.సి. ప్రాంగణంలోని ప్రగతి మీటింగ్ హాల్ లో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, యూ.పి.హెచ్.సి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పటల్స్ మరియు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్లు, ఇద్దరు పారా మెడికల్ ఒక్కరు పి.హెచ్.సి. లో కోల్డ్ చైన్ హాండ్లర్, ఫార్మాసిస్టులకు ఏర్పాటుచేసిన హెచ్.పి.వి. హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ ఒకరోజు ఒరియేంటేషన్‌కు తప్పక హాజరు కావలసినదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామరావు తెలిపారు.

## గ్లోబల్ సమమిట్‌తో ఊహించని విధంగా పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

ఫిక్స్ కావడంతో ఏఐసీసీ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే ,రాహుల్ గాంధీ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రాలేకపోయారని తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు.తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము తమకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. శ్వేతపత్రం అంటే బీఆర్ఎస్‌కు భయమని ఎద్దేవా చేశారు మహేశ్ కుమార్ గౌడ్. ఫ్యూచర్ సిటీ భవిష్యత్‌లో గొప్పగా ఉంటుందని తెలిపారు. త్వరలో వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్‌లు భర్తీ చేస్తామని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. టీపీసీసీ నియామకం జరిగిన రోజే డీసీసీలతో మినహా అన్ని పోస్టులు రద్దు అవుతాయని తెలిపారు. ఈనెల చివరి నాటికి కార్పొరేషన్ చైర్మన్‌లు, డైరెక్టర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పుకొచ్చారు. లంబాడాలకు నాలుగు జిల్లాలకు అధ్యక్షులను నియమించామని తెలిపారు. ఎస్టీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ చూడలేక మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు చేస్తున్నారని



ధ్వజమెత్తారు. లావాదేవీలలో భాగంగానే కవిత – బీఆర్ఎస్ నేతల మధ్య విమర్శలు చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కవిత కారణంగా బీఆర్ఎస్ కబ్జాలు అన్ని బయటకు వస్తున్నాయని విమర్శించారు. కవిత ఆరోపణలపై విచారణ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. తాను టీపీసీసీగా చాలా సంతృప్తిగా ఉన్నానని స్పష్టం చేశారు. ఆర్గనైజేషన్ అంటే తనకు ఇష్టమని చెప్పుకొచ్చారు. మీడియాలోనే తనకు డిప్యూటీ సీఎం పదవి ఇస్తున్నారని చెబుతున్నారని.. అప్పుడే మంత్రి పదవి ఇస్తున్నారంటూ కూడా ఊహాగానాలు వస్తున్నాయని తెలిపారు. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చాలా బాగా మాట్లాడారని ప్రశంసించారు మహేశ్ కుమార్ గౌడ్. పశ్చిమ బెంగాల్ ఎలక్షన్ కోసం వందేమాతరాన్ని బీజేపీ తెరపైకి తెచ్చిందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జవాహర్ లాల్ నెహ్రూను విమర్శిస్తూ జీవితంలో అతిపెద్ద పొరపాటు చేశారని మండిపడ్డారు. నెహ్రూ వల్లే దేశం వెనకబడిందని బీజేపీ నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉస్మానియా విశ్వవిద్యాలయానికి వెళ్లాలంటే బయపడ్డారని ఎద్దేవా చేశారు. 1965లో ఇందిరాగాంధీ ఆర్ట్స్ కాలేజీకి వచ్చారని... 60 సంవత్సరాల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ట్స్ కాలేజీకి వెళ్లడం చరిత్రగా నిలిచిందని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## బంగారమవుతోంది

మొదటిపేజీ తరువాయి..

కోత చేపట్టినప్పుడు సాధారణంగా బంగారం, వెండి వంటి లోహాలకు డిమాండ్ పెరుగుతుంది. వడ్డీ రేట్ల కోత ప్రకటించాక వీటి రేట్లు మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం ఇంట్లో వస్తువులు, ఆభరణాలకు మాత్రమే వెండిని వినియోగించేవారు. కానీ, పారిశ్రామికంగానూ వెండి అవసరం పెరుగుతుండడంతో దీనికి డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, ఈవీ కాంపోనెంట్స్‌లో



దీని వినియోగం పెరిగింది. అవసరాలకు అనుగుణంగా వెండి ఉత్పత్తి పెరగకపోవడంతో ఈ లోహానికి డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలోనే గతంలో బంగారం ధర 59 శాతం మేర పెరగ్గా.. వెండి ధర ఏకంగా 107 శాతం మేర పైకెగిసింది. ఇక హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి కిలో వెండి రూ.1.92 లక్షల వద్ద ఉంది. 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1.32 లక్షలు పలుకుతుండగా.. ఆర్నమెంట్‌కు వినియోగించే 22 క్యారెట్ల పసిడి ధర రూ.1.20 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్సు 4,207 డాలర్ల వద్ద ట్రేడవుతోండగా.. వెండి ఔన్సు 61.49 డాలర్లు వద్ద కొనసాగుతోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో వెండి, బంగారానికి డిమాండ్ కొనసాగుతోంది. వెండి రికార్డు గరిష్టాలకు చేరుకుంది. బుధవారం వెండి కిలోకు ఏకంగా 9000 రూపాయలు పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ఏకంగా రూ. 2, 07, 000కు చేరుకుంది. అనుకున్నట్టుగానే రెండు లక్షలు దాటేసింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 19, 450కి చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 30, 460కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 19, 600కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 30, 310కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 19, 450కి చేరింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

# గూగుల్‌ది.. నేడు ప్రపంచస్థాయిలో అగ్రస్థానం

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభించిన గూగుల్.. నేడు ప్రపంచస్థాయిలో నిలిచిందని చెప్పారు. ఆ సంస్థను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.




టీహబ్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఐటీ మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. హైదరాబాద్‌ను స్టార్టప్‌లకు కేంద్రంగా చేయనున్నట్లు రేవంత్ తెలిపారు. స్టార్టప్‌లు యూనికార్న్ స్థాయికి ఎదిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని కృషి చేయాలని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించారు. ఉన్నత ఆశయాలతో 1998లో ఇద్దరు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ మిత్రులు ఇద్దరు కలిసి కాలిఫోర్నియాలో ఒక గ్యారేజీలో ఓ స్టార్టప్‌ను ప్రారంభించారని తెలిపారు. అదే నేటి ప్రఖ్యాత గూగుల్ కంపెనీగా అవతరించిందని గుర్తుచేశారు. తెలంగాణ భవిష్యత్ అభివృద్ధిని ఆకాంక్షించి ప్రపంచానికి తెలంగాణ బ్రాండ్‌ను పరిచయం చేయాలని గత రెండు రోజులు, మనం తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహించామని వివరించారు. జాతీయ అంతర్జాతీయ కార్పొరేట్ల సమక్షంలో తెలంగాణ భవిష్యత్ కోసం మన విజన్‌ను ఆవిష్కరించామని పేర్కొన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గత 20 ఏళ్ల క్రితం ప్రారంభించిన అనేక స్టార్టప్స్ నేడు బిలియన్ల డాలర్ల కంపెనీలుగా ఎదిగాయని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి.'గూగుల్, ఆపిల్, అమెజాన్, టెస్లా, ఫేస్‌బుక్ ఇలాంటి గొప్ప ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి. గత 25 సంవత్సరాల్లో సాఫ్ట్‌వేర్ సర్వీసెస్, ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాల్లో హైదరాబాద్‌లో చాలా స్టార్టప్స్ పెద్ద కంపెనీలుగా ఎదిగాయి. తెలంగాణ రైజింగ్ విజన్ స్టార్టప్స్ కోసం మీ ప్రణాళికలు ఏంటని అడిగితే... స్టార్టప్స్‌ని ఫుట్‌బాల్ ఆటతో పోలుస్తాం. నేను ఆ ఆట ఆడతాను. ఫుట్‌బాల్‌లో సమష్టి కృషి అవసరం. పట్టుదలతో సాధన చేయాలి. ఇది టీమ్ వర్క్. కానీ చివరకు గెలుపు చాలా ముఖ్యం. స్టార్టప్స్ కూడా అదే విధంగా ఉండాలి. ఈ రోజు నుంచి హైదరాబాద్ ప్రోడక్ట్ బేస్డ్ స్టార్టప్స్, ఇన్నోవేటీవ్ స్టార్టప్స్, ఐపీ ఇంటెన్సీవ్ స్టార్టప్స్ వీటి పైనే దృష్టి పెట్టాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.'హైదరాబాద్ కేవలం స్టార్టప్స్ హబ్‌గా ఎదగడమే కాదు. ఆ కంపెనీలు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి కనీసం 100 స్టార్టప్‌లు యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలని ఆశిస్తున్నాం. కనీసం 1 బిలియన్ డాలర్ల విలువ కలిగిన కంపెనీలుగా ఎదగాలి. 2034 నాటికి వాటిల్లో కనీసం 10 సూపర్ యూనికార్న్ కంపెనీలుగా ఎదగాలి. అందుకోసం రాష్ట్రంలో ఒక మంచి ఎకోసిస్టమ్‌ను సృష్టించాలనుకుంటున్నాం. తెలంగాణ ప్రభుత్వం, గూగుల్ మీకు అవసరమైన సహకారం అందించడానికి సిద్ధంగా ఉన్నాయి. స్టార్టప్‌ల కోసం మా ప్రభుత్వం రూ. 1000 కోట్లతో స్టార్టప్స్ ఫండ్ ఏర్పాటు చేస్తుంది. ఆ ఫండ్స్‌ను వినియోగించుకోండి. తద్వారా స్టార్ట్‌ప్‌లు గూగుల్ స్థాయిలో లేదా 1 బిలియన్ డాలర్ల కంపెనీగా ఎదగాలని కోరుకుంటున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దేశంలో తొలిసారిగా హైదరాబాద్‌లో గూగుల్ ఫర్ స్టార్టప్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడం సంతోషంగా ఉందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇప్పటికే ఎన్నో జీసీసీలు నగరంలో పెట్టుబడులు పెడుతున్నాయని.. స్టార్టప్‌లు సైతం ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని ముందుకువెళ్లాలని సూచించారు.

## ఉస్మానియా వర్సిటీకి మహర్దశ

మొదటిపేజీ తరువాయి..

గతంలో ఈ వేదిక నుంచే స్వరాష్ట్ర ఆకాంక్షను విద్యార్థులు బలంగా వినిపించారు. పోరాడి సాధించిన రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయా.. లేదా.. అని ఇక్కడే తెలుసుకోవాలని అనుకున్నానని అన్నారు. బుధవారం ఉస్మానియా వర్సిటీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఓయూకు రూ.1000 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు. ఈ నిధులను విద్యార్థులకు అంకితం చేశారు. అలాగే, ఓయూ అభివృద్ధికి రూ.45 లక్షల చెక్కు పూర్వ విద్యార్థులు అందజేశారు. అనంతరం ఆర్ట్స్ కాలేజీ భవనం దగ్గర 'సర్వం సిద్ధం' పేరుతో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. స్వరాష్ట్ర ఆకాంక్షను బలంగా ఉస్మానియా యూనివర్సిటీ వినిపించిందని తెలిపారు. భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించడానికి ఓయూకు వచ్చానని వివరించారు.





గతంలో ముఖ్యమంత్రులను అడ్డుకున్న చరిత్ర ఉందని ప్రస్తావించారు. మీరు ఎందుకు ఓయూకు వెళ్లే ధైర్యం చేస్తున్నారని కొంతమంది తనతో అన్నారని గుర్తుచేశారు. మీరిచ్చే సూచనలు, మేధావులు ఇచ్చే సలహాలతో ఓయూను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. విద్యార్థులకు తమ ప్రభుత్వం అండగా ఉండాలనే ఓ ఆలోచనతో ఇక్కడకు వచ్చానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ధైర్యంతో కాదని.. విద్యార్థుల గుండెల నిండా ఉన్న అభిమానంతో ఆర్ట్స్ కాలేజీ వద్దకు వచ్చానని వ్యాఖ్యానించారు. తమ ప్రసంగాలు చదువుకొని కాదని.. తన మనసులో ఉన్నది చెప్పాలని ఇక్కడకు వచ్చానని చెప్పుకొచ్చారు. పురాతన యూనివర్సిటీలో ఉస్మానియా ఒకటని వివరించారు. ఉస్మానియా యూనివర్సిటీకి గొప్ప చరిత్ర ఉందని అభివర్ణించారు. ఇక్కడకు రావాలంటే ధైర్యం కాదని.. అభిమానం కావాలని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చదువు లేకున్నా ఆధిపత్యాన్ని సహించరని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతానికి ఒక చైతన్యం, పౌరుషం ఉంది. ఎందరో ఓయూ విద్యార్థులు రాష్ట్రం కోసం ఆయుధాలతో అడవిబాట పట్టారు. గద్దర్, జార్జిరెడ్డి, పీవీ నరసింహారావు వంటి ఎంతోమంది ప్రముఖులను ఈ యూనివర్సిటీ ఇచ్చింది. బడికి వెళ్లని ఓ పేదింటి బిడ్డ అందెశ్రీ.. జయజయహే తెలంగాణ నినాదాన్ని అందించారు. సమాజానికి ఏ సమస్య వచ్చినా ఈ యూనివర్సిటీ విద్యార్థులు కదం తొక్కారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఎవరి ఆస్తిలో వాటా అడగలేదు.. కేవలం స్వేచ్ఛ, సమాన అవకాశాలు మాత్రమే అడిగారు. మీరు ఎదిగేందుకు ఈ ప్రభుత్వం స్వేచ్ఛను ఇస్తుంది. ప్రపంచానికే మీరు దిక్సూచిగా మారాలి. ఎవరి గురించీ రాజకీయ వ్యాఖ్యలు చేయాలనుకోవడం లేదు. కొందరు రెండేళ్లుగా మాట్లాడుతున్నారు. నేను గుంటూరులో చదువుకోలేదు.. గూడుపుఠాణీలు చేయలేను. గుంటూరులో చదువుకున్న వాళ్లు బెంజ్ కారులో వెళ్లి పేదరికం గురించి తెలుసుకుంటారు. గుంటూరు, పుణె, అమెరికాలో చదువుకున్నాం అని ఉపన్యాసాలు ఇవ్వడం ద్వారా ఏం చెప్పాలని అనుకుంటున్నారు? నాకు భాష సరిగా రాకపోవచ్చు.. కానీ పేదవాడిని అర్థం చేసుకునే భాష వచ్చు. పేదవాడి బిడ్డ చదువుకుంటే ఎలాంటి ప్రయోజనం ఉంటుందో నాకు తెలుసు. పేదలు, నిస్సహాయులకు అండగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం. నేను ఫాంహౌస్‌లు కట్టించుకోలేదు.. సాధారణంగానే ఉన్నా. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, మీ సోదరుడిగా ఈ ఆర్ట్స్ కాలేజీ ముందు నిలుచున్నా. చరిత్రలో సజీవంగా నిలబడే కార్యక్రమాలు చేయాలని అనుకుంటున్నా. జయజయహే తెలంగాణ గీతం, తెలంగాణ తల్లిని ఆవిష్కరించుకున్నాం. వర్గీకరణ ద్వారా దళితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాం. జనగణనలో కులగణన చేపట్టి వందేళ్ల సమస్యను పరిష్కరించాం. ప్రభుత్వం దగ్గర పంచేందుకు డబ్బు లేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామన్నారు.. గత పదేళ్లలో ఎవరికైనా ఇచ్చారా? భూములు ఉన్న ఆసాములు కూడా వెనుకబాటుతనంతో బాధపడు తున్నారు. దాన్ని నిర్మూలించాలంటే ప్రతి గ్రామంలో విద్యావకాశాలు పెంచాలి. నాణ్యమైన విద్య, స్కిల్స్‌ను అందించేందుకు కృషి చేస్తున్నాం. విద్య ఒక్కటే మన ఆత్మగౌరవాన్ని పెంచుతుందన్నారు. విద్యాలయాల్లో కుల వివక్ష ఉండకూడదనే యంగ్ ఇండియా స్కూల్స్‌లో అందరూ కలిసి చదువుకునేలా చర్యలు చేపట్టాం. డబ్బు ఉన్నవాళ్లు ఎక్కడికి వెళ్లి అయినా చదువుకోగలరు. పేదింటి విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించాలి. మంజూరు చేసిన రూ.1000 కోట్లు డబ్బుగా కాదు.. భవిష్యత్తు తరాలకు పెట్టుబడిగా చూస్తున్నాం. ఉత్తుత్తి మాటలు చెప్పను.. మన చేనుకి చీడ పడితే ఏ మందు కొట్టాలో నాకు తెలుసు. నాకు ఇంగ్లీష్ రాదని వాళ్లు అనుకుంటున్నారు. చైనాకు కూడా ఆ భాష రాదు.. కానీ ఆ దేశం ప్రొడక్షన్ నిలిపివేస్తే అమెరికా కూడా విలవిలలాడుతుంది. భాష కేవలం కమ్యూనికేషన్ కోసం మాత్రమే.. అది నాలెడ్జ్ కాదు. రాష్ట్రానికి ఓయూ గుండెకాయ లాంటిది. సమస్యల మీద కొట్లాడతానంటే నేను వద్దు అనను. రాజకీయ పార్టీల మోచేతినీళ్లు తాగాలని.. వాళ్ల జెండాలు మోయాలని అనుకోవద్దు. మీ స్వతంత్రతను నిలబెట్టుకోండని రేవంత్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించింది. రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.వెయ్యికోట్ల నిధుల విడుదల జీవోను విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు.

## తొలివిడత పంచాయితీకి భారీ బందోబస్తు

మొదటిపేజీ తరువాయి..

జరగనుండగా.. 3వేల పంచాయతీల్లో పోలింగ్‌ను నేరుగా వెబ్ కాస్టింగ్ ద్వారా పర్యవేక్షించనున్నట్టు చెప్పారు. బందోబస్తులో సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వు, ఇతర స్పెషల్ పోలీస్ సిబ్బంది కూడా పాల్గొంటారని తెలిపారు.సాధారణ పోలింగ్ కేంద్రాలతో పాటు సమస్యాత్మక



కేంద్రాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశామని, కౌంటింగ్ పూర్తయ్యే వరకు సిబ్బంది పూర్తి స్థాయి విధుల్లో ఉంటారన్నారు. ఇప్పటి వరకు రూ.8.20 కోట్ల విలువ చేసే మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువుల స్వాధీనం చేసుకున్నట్టు డీజీపీ తెలిపారు. 54 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఏపీ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో ఉన్న చెక్‌పోస్టులు 24 గంటలూ పనిచేస్తున్నాయన్నారు. ప్రజలంతా తనిఖీలకు సహకరించి.. ప్రశాంతంగా ఓటింగ్‌లో పాల్గొనాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.

## ఫ్రస్టేషన్‌లో కూకట్‌పలి ఎమ్మెల్యే మాధవరం

### అన్ని ఆరోపణలకు ఆధారాలతో సమాధానమిస్తా.. మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్,డిసెంబరు10(ప్రజాజ్యోతి):** కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనను వ్యక్తిగతంగా



టార్గెట్ చేయటం ఆయన ఫస్ట్రేషన్‌ను బయట పెడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆయన చేసిన అన్ని ఆరోపణలకు ఆధారాలతో సహా వివరణ ఇస్తానన్నారు. కూకట్‌పల్లిలో 15 ఏళ్లుగా ఉన్న సమస్యలనే తాను చెప్పానని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడిన మాటాలకు ఫీలయ్యేది లేదని... ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. జాగృతి జనం బాటలో భాగంగా ఐదు రోజుల పాటు హైదరాబాద్ జిల్లాలో పర్యటిస్తామని తెలిపారు. నేడు కంటోన్మెంట్‌లోని బోయినపల్లి గవర్నమెంట్ స్కూల్‌ను సందర్శించినట్లు చెప్పారు. మన ఊరు– మన బడి కార్యక్రమంలో భాగంగా ఈ స్కూల్‌ను బాగు చేశారని.. కానీ కాంపౌండ్ వాల్, సీసీ కెమెరాలు లేవన్నారు. వాటిని తాము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ స్కూళ్లోనే అంగన్ వాడీని కూడా కలిపారని... కానీ అంగన్‌వాడీలో హెల్పర్లు లేరన్నారు. జనం బాటలో భాగంగా విద్య, వైద్యం మీద ఫోకస్ పెట్టామని వెల్లడించారు. స్కూల్స్, హాస్పిటల్స్‌లో మౌలిక వసతులు ఎలా ఉన్నాయన్నది పరిశీలిస్తున్నామన్నారు. ఇండ్లు, ఇళ్ల పట్టాలను లేని వారి సమస్యలు కూడా తెలుసుకుంటున్నామన్నారు. తమ వరకు చేయగలిగేది ఒక సంస్థగా చేస్తామని స్పష్టం చేశారు. టాప్ టెన్ విద్యార్థులకు జాగృతి తరపున స్కాలర్ షిప్‌లు ఇస్తామని ప్రకటించారు. ఏ జిల్లాకు వెళ్లినా ప్రజల నుంచి ఆదరణ, సమస్యలు పరిష్కరించే అవకాశం ఉంటోందన్నారు. ప్రజల సమస్యలను వీలైనంతగా పరిష్కరిస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వంలో తనను నిజామాబాద్‌కే పరిమితం చేశారని.. అప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఏం జరుగుతుందో చూడలేదన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967